


2 లో..

# ఢిల్లీ నుండి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వీడియో కాన్ఫరెన్స్

నల్గొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 12

వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై రాష్ట్రస్థాయిలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 13, డిసెంబర్ 2025 | 16 పేజీలు






# ముగిసిన రెండో విడత.. ప్రచారం

## పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు

సూర్యాపేట జిల్లాలో రెండో విడతలో 158 గ్రామ పంచాయతీల సర్పంచులకు 1462 వార్డులకు పోలింగ్

నల్లగొండ జిల్లాలో రెండవ విడతలో 282 గ్రామపంచాయతీల సర్పంచులకు, 2418 వార్డులకు పోలింగ్

మొదటి విడత ఫలితాల్లో కాంగ్రెస్ హవా

ఆధిక్యతను చాటుకున్న హస్తం

నేడు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో రెండో విడత పోలింగ్ సామాగ్రి పంపిణీ

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈనెల 14న రెండవ విడత పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరుగుతుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నేడు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయనున్నారు. ఉదయం 10 గంటలకు పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుంటారు. ఆ తర్వాత మెటీరియల్ అందజేసి రూట్ మ్యాప్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా వాహనాలను సిద్ధం చేశారు. శనివారం సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది ఆయా గ్రామాలకు చేరుకోవాల్సి ఉంటుంది.


ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లాలో రెండో విడతలో 8 మండలాలలో 181 గ్రామపంచాయతీల సర్పంచులకు 1628 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. పెన్ పహాడ్, చివ్వెంలా, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాల్లో పోలింగ్ జరుగుతుంది. అయితే రెండో విడతలో 23 సర్పంచుల స్థానాలు 166 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం కావడంతో 158 గ్రామపంచాయతీ సర్పంచులకు, 1462 వార్డు సభ్యుల స్థానాలకు



2 లో..

# విధులకు గైర్హాజరైతే.. చర్యలు తప్పవు



**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించాల్సిన అధికారుల గైర్హాజరు పై జిల్లా యంత్రాంగం కఠిన వైఖరి అవలంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. జిల్లాలో మొదటి విడత పోలింగ్ విధులకు హాజరు కాని పలు మంది ఉద్యోగులపై ఇప్పటికే ప్రాథమికంగా సమాచారం సేకరణ జరుగుతోందని, అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ కీలకమైన దశలో ఉన్నందున విధుల్లో నిరక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో సహించబడదని ఆయన హెచ్చరించారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంలో కూడా విధులకు హాజరు కాకపోవడం, లేదా విధి ఆర్డర్ కాపీ తీసుకోలేదనే పేరుతో తప్పించుకోవడం చట్టపరంగా సాధ్యం కాదని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ఏ ఉద్యోగి అయినా విధి కేటాయింపు పొందిన వెంటనే హాజరు కావాలి, లేకపోతే చట్టపరమైన శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా, ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తిచేయడం యంత్రాంగం బాధ్యత అని, ఈ దిశగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.



# రెండో విడతలో ఎన్నికలకు పటిష్ట భద్రత

## ప్రచారం ముగిశాక,స్థానికేతరులు, ఓటరు కానివారు గ్రామాల్లో ఉండొద్దు : కె.నరసింహ , ఎస్పి

సూర్యాపేట. సూర్యాపేట, డిసెంబర్12, ప్రభాతవార్త:

13వ పేజీలో..

## ముగిసిన రెండవ విడత ప్రచారం

**(మొదటి పేజీ తరువాయి..)**

పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు సిద్ధం చేశారు. 20 శాతం రిజర్వు సిబ్బందిని కలుపుకొని ప్రిసైడింగ్ అధికారులు 1901, ఓ పి ఓ లు 2429 పోలింగ్ నిమిత్తం రాండ్మైజేషన్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సాధారణ పరిశీలకులు రవి నాయక్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని అన్నారు. నల్లగొండ జిల్లాలో 10 మండలాల పరిధిలో 282 గ్రామ పంచాయతీల స్థానాలకు 2418 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురవరం, వేములపల్లి మండలాలలో ని గ్రామాల్లో పోలింగ్ జరగనుంది. ఈ మేరకు ఆయా మండల కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో నేడు పోలింగ్ మెటీరియల్ సిబ్బందికి పంపిణీ చేయనున్నారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఎస్పీలు శరత్చంద్ర పవర్, నరసింహ రెండో విడత పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూతులను ఏర్పాటు చేయకూడదు. పోలింగ్ కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరు. ఎన్నికల భద్రత దృశ్య మద్యం దుకాణాలు డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 15వ తేదీ ఉదయం 10 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. మద్యం అక్రమంగా రవాణా చేసిన నిల్వచేసిన కేసులు నమోదు చేస్తారు. పోలింగ్ పూర్తయ్యేంతవరకు కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు బయట వ్యక్తులు ఉండకూడదు. పోలింగ్ జరిగిన తర్వాత ఫలితాలు ప్రకటించగానే ర్యాలీలు నిర్వహిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించామని ఎస్పీలు తెలిపారు. కాగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలలో హస్తం హవా కొనసాగింది. మెజార్టీ సర్పంచుల స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొంది ఆధిపత్యాన్ని చాటుకున్నారు. అన్ని పార్టీల కంటే ముందు వరుసలో నిలిచారు. నల్లగొండ జిల్లాలో 14 మండలాల్లో మొదటి విడత పోలింగ్ జరిగింది. 318 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలలో 231 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ 82 చోట్ల భారత రాష్ట్ర సమితి ఐదు చోట్ల బిజెపి అభ్యర్థులు గెలుపొందారు. సూర్యాపేట జిల్లాలో 158 గ్రామపంచాయతీ సర్పంచుల స్థానాలకు 101 సర్పంచుల స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, 54 సర్పంచుల స్థానాలలో భారత రాష్ట్ర సమితి మూడు గ్రామాలలో బిజెపి అభ్యర్థులు గెలుపొందారు. రెండు జిల్లాల్లో కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయి. అంతేకాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సీనియర్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎంపీలు రఘువీర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 11 మంది ఎమ్మెల్యేలు విస్తృతంగా ప్రచారం చేపట్టి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారు. మొదటి విడతలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 45 సర్పంచి స్థానాలు 816 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఇందులో ఎక్కువ శాతం మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు వార్డు సభ్యులు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బిజెపికి మొదటి విడత ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో అనుకూల ఫలితాలు రాలేదు. గ్రామీణ ప్రాంతాల్లో క్యాడరు బలంగా లేకపోవడంతో కొంత నష్టం జరిగింది. వామపక్షాలు బలంగా ఉన్నచోట తమ ప్రాబల్యాన్ని చాటుకున్నారు. తుంగతుర్తి మండలం కరివిరాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రెండు ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. మద్దిరాల మండలం గుట్టకాడి తండా నూతన తొలి సర్పంచిగా బానోతు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తండాకు మొదటి సర్పంచ్ ఆయనే. ఆత్మకూరు మండలం కోటి నాయక్ తండాలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తులసికి టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ధరావతు చిట్టికి సమాన ఓట్లు రాగా టాస్ వేశారు. ధరావత్ చిట్టికి అదృష్టం కలిసి రావడంతో సర్పంచ్ గా గెలుపొందినట్లు ప్రకటించారు. కాగా రెండో విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. పది మండలాలలో పోలింగ్ నిర్వహణకు 2,898 ప్రిసైడింగ్ అధికారులను 3334 ఇతర ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. ఒక్కొక్క వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీకి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఏర్పాట్లు సిద్ధం చేశారు. రెండవ విడత పోలింగ్కు అధికార యంత్రాంగం సమాయత్తమైంది.

## ఢిల్లీ నుండి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వీడియో కాన్ఫరెన్స్

**(మొదటి పేజీ తరువాయి..)**

విషయమై శుక్రవారం ఢిల్లీ నుండి జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరదలు, పారిశ్రామిక ప్రమాదాలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ఈనెల 22న మాక్ ఎక్సర్సైజు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఇందుకుగాను ఈ మాక్ ఎక్సర్సైజ్ సందర్భంగా అవసరమైన సూచనలను, దిశా నిర్దేశాన్ని ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు తెలియజేశారు. అంతేకాక మాక్ ఎక్సర్సైజ్ అనంతరం మరోసారి సంబంధిత శాఖల అధికారుల తో సమన్వయ సదస్సును ఏర్పాటు చేసి వరదలు, పారిశ్రామిక ప్రమాదాల నివారణకై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా చేపట్టాల్సిన చర్యలపై పునఃప్రణాళిక రూపొందించాలని, ఈ సదస్సులో అభిప్రాయాలను, సూచనలను పరిగణలో తీసుకొని నిష్పాతుల ప్రణాళిక రూపకల్పనపై దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, ట్రాన్స్పోర్ట్, పౌరసరఫరాలు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ,ప్రజారోగ్యం, పంచాయతీరాజ్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులతో పాటు, అందరూ మున్సిపల్ కమిషనర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# చేతిలో చెయ్యేసి చెప్పన్నా... మీ ఓటు నాకేనని

**నేను నాయకుడిని కాదు.. మీ సేవకుడిని ..**

**ఇచ్చిన మాట తప్పనని ప్రమాణాలు ..**

**అడిగినోళ్లకు మందు, బిర్యానీతో విందులు ..**

**పంచాయతీ ప్రచారపర్వంలో ప్రలోభానిదే హవా**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 12**




గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జూలూరుపాడు మండలంలో మూడవ విడత ఈ నెల 17వ తేదీన పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు తమ ప్రచారం ముగింపుకు మూడంటే మూడు రోజులే గడువు మిగిలి ఉంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థుల్లో రోజురోజుకీ టెన్షన్ పెరుగుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చు అవుతుందని తెలిసినా ఆర్థిక స్థోమత లేని వాళ్లు కూడా బరిలో నిలిచారు. ఓట్ల కోసం పైసలు ఎందుకు, ఇంటింటికి తిరిగి ఓట్లు అడుగుతా, అంతా నా వాళ్లే, గెలుపు నాదే అంటూ ధీమా వ్యక్తం చేసిన వారు చాలామంది ఉన్నారు. కానీ పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో ప్రత్యర్థుల ప్రలోభపర్వాన్ని చూసి కొందరికి పైసలు కూడగట్టుకోక తప్పడం లేదు. కొందరు అప్పులు చేస్తుండగా మరికొందరు ఉన్న కొద్దిపాటి భూమిని తాకట్టు పెట్టడం, అమ్ముకోవడం వంటి సాహసాలు కూడా చేస్తున్నారు. ఎన్నికల్లో గెలిచి ఆధిపత్యంతో పాటు పేరు, ప్రతిష్టను పెంచుకోవడమే లక్ష్యంగా ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు, తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇంటింటి ప్రచారంలో ఇళ్లకు వెళ్లిన అభ్యర్థులు అందరికీ తమకే ఓటు వేస్తామని ఓటర్లు చెప్తుండటంతో ఖంగు తింటున్నారు. చేతిలో చెయ్యేసి చెప్ప న్నా.. నీ ఓటు నాకేనని.. అని అభ్యర్థిస్తున్నారు. కొందరు అభ్యర్థులు అయితే మీ వార్డులో మీకు ఉన్న సమస్యలు అన్ని తీరుస్తా, మీకు అవసరమైతే ఆఫీసుల్లో పని ఉన్నా నేనే వెళ్లి పరిష్కరిస్తా, నన్ను నమ్మి ఓటేయండి, సేవ చేసే అవకాశం ఇవ్వండి అంటూ ప్రమాణాలు కూడా చేస్తున్నారు. ఓటర్లను ఓట్లు అభ్యర్థించటం ఒక భాగమైతే ఇంటింటి ప్రచారంలో తన వెంట తిప్పుకునేందుకు అభిమానులకు ఖర్చు కూడా భారంగా మారుతుంది. సాయంత్రం వేళ కచ్చితంగా మందు పంపిణీ చేయడం, మరికొందరికి ఎంతో కొంత నగదు కానుకగా అభ్యర్థులు ఇవ్వాల్సి వస్తుంది. ఇదీ కాక మందు, బిర్యానీ, విందు పార్టీలు పసందుగా మారాయి. ఇప్పటికే వాల్ పోస్టర్లు, డోర్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, ఆటోలు వంటి ప్రచార ఖర్చు అభ్యర్థుల అంచనా మించిపోతుండగా ప్రచార ఖర్చు మరింత భారమవుతోంది. ఇదిలా ఉండగా ఓటర్లకు పైసలు పంపిణీ వ్యవహారం కూడా ఇప్పటికే చర్చనీయాంశంగా మారుతుంది. పోటా పోటీగా ఓటర్లకు డబ్బు పంచేందుకు సన్నద్ధం అవుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్నికల ప్రచారం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు చేస్తున్న కార్యక్రమాలు పల్లెల్లో పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. పల్లె పంచాయితీ ఎన్నికల రంగంలోకి దిగిన అభ్యర్థులు కొన్ని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలను మరిపించే విధంగా ప్రచారాన్ని సాగిస్తున్నారు. పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ పదవుల కైవసంతోపాటు ఆధిపత్యమే లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలను పోరాటానికి వేదికగా మలుచుకుంటు న్నారు. పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ పెరగడంతో పాటు ప్రచార వేగాన్ని మరింత పెంచుతున్నారు.

# ముక్కోటికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు విచ్చేయనున్న భక్తులు...**

**వసతి, ఏర్పాట్లపై ఈనెల 15న సమీక్ష గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్**

**కొత్తగూడెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**




ఈనెల 29, 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో ఈనెలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియదానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు. అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి, ఏర్పాట్లపై సోమవారం నాడు15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12**

భక్తుల కొంగుబంగారంగా కోరిన కోరికలు తీర్చుతూ సిరి సంపదలు అందిస్తున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ రెండవ వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వా హకులు తెలిపారు. మండలంలోని మాండ్ర,చిన్న తుమ్మల గూడెం,కక్కిరేణి, రావన్నపేట గ్రామాలను కలుపుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా భక్తులను కరుణిస్తున్న అనంత స్వర్ణ గిరి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి దేవాలయము, శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారి దేవాలయ సముదాయంలో గల శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారి సన్నిధిలో శ్రీ శ్రీ మహాలక్ష్మి నారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ వ్యవస్థాపకులు ఉండ్రా భాగ్యమ్మ లింగారెడ్డి దంపతులు భక్తులను కోరారు. బ్రహ్మోత్సవ ఉత్సవాలలో భాగంగా 15వ తేదీ ఉదయం గోపూజ, విగ్నేశ్వర పూజ,స్వస్తి పుణ్యాహవాచనం, పంచగవ్య, ప్రసన్న అంకురార్పణ, దీక్షా కంకణము, అఖండ దీపారాధన,పంచామృత అభిషేకం, మధ్యాహ్నం సర్వతో భద్ర మండల వాస్తు క్షేత్రపాలక యోగిని నవగ్రహ మండప ఆవా హనము, సాయంకాలం యాగశాల ప్రవేశము,తీర్థ ప్రసాద వితరణ, మంగళవారం అవహిత దేవత పూజ,మూల మంత్ర హోమము, మహాలక్ష్మి సహిత శ్రీ సూక్త నవగ్రహ రుద్ర హోమం, మధ్యాహ్నం మహా హారతి,తీర్థ ప్రసాద వితరణ, ధ్వజారోహణము, అవహిత దేవత పూజ,హోమము, సాయంకాలం బలిహరణ, తీర్థ ప్రసాద వితరణ,బుధవారం ఉదయం మహాలక్ష్మి అమ్మవారి కుంభాభిషేకము, లక్ష్మీనారాయణ స్వామి వారి మాస కల్యాణం,మధ్యాహ్నం పూర్ణ పూర్ణాహుతి కార్యక్రమాలను ఆలయ అర్చకుల పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను ఆద్యంతం వీక్షించి విజయవంతం చేయాలని వారు కోరారు శ్రీ రామదాసు సేవాసమితి ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# భారీ మెజార్టీతో సర్పంచ్ విజయం

## ఉప సర్పంచ్ ఎన్నికలో కీలకం కానున్న వార్డు సభ్యులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12** గురువారం జరిగిన తొలివిడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన పోలింగ్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వైపే మొగ్గు చెప్పారు. నడిరేయి వరకు జరిగిన ఓట్ల లెక్కింపు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చెరిపోతుల భరత్ కు 4233 ఓట్లు,తన ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ కు 1824 ఓట్లు, భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి జాల మంజులకు 102 ఓట్లు వచ్చాయి. భరత్ 2411 ఓట్ల భారీ మెజార్టీ తో సర్పంచిగా గెలుపు సాధించారు. 14 వార్డులలో నాలుగు వార్డులు కాంగ్రెస్ కైవసం చేసుకోగా, రెండు వార్డులు సిపిఎం, 3 వార్డులు భారతీయ జనతా పార్టీ దక్కించుకోగా, మూడు



వార్డులను బిఆర్ఎస్, రెండు వార్డులు ఇండిపెండెంట్ లు గెలుపొందారు. వార్డులలో మిశ్రమ ఫలితాలు రావడంతో ఉప సర్పంచ్ ఎన్నిక ఎంతో రసవత్తరంగా సాగనుందని అన్ని వర్గాల్లో అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# గోడపత్రిక ఆవిష్కరణ

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12**



మహాత్మా గాంధీ లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి కోరారు. గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ స్వర్ణోత్స వాల సందర్భంగా మహాత్మా గాంధీ లక్ష విగ్రహాల ప్రదర్శన నిర్వహించే కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గంలో గాంధీజీ విగ్రహాల సేకరణ గోడ పత్రికను పట్టణ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ స్వర్ణోత్సవాలలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గంలో 23 డిసెంబర్ 2025 రోజున రైతు సదస్సు నిర్వహించి రాష్ట్ర అన్ని జిల్లాలలోని ఉత్తమ రైతులకు పుడమి పుత్ర అవార్డులు అందించడం, 156 బాలురచే బాల గాంధీల వేశాధారణ,1156 ఒక అడుగు ఎత్తు గాంధీజీ విగ్రహాల సామూహిక ప్రదర్శన,గ్రామ నిర్మాతల వృత్తులు మరియు ఉత్పత్తుల ప్రదర్శన,ఎద్దు గానుగ ప్రదర్శన,సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని కార్యక్రమ నియోజకవర్గం కన్వీనర్ డా పుచ్చకాయల వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో సభ్యులు మట్ట చెన్నయ్య, యంపల్ల భీష్మ రెడ్డి, జటావత్ జవహర్ లాల్, బొపంగి అశోక్, మంచికంటి సంతోష్ కుమార్, పల్లె శ్రీనివాస్ గౌడ్, శ్నిర శెట్టి జాస్మిన్, ఎండీ సన, మైనంపాటి అరుణ తదితరులు పాల్గొన్నారు

# రాములు మృతి పట్ల సంతాపం, కుటుంబానికి ఆర్థిక సహాయం

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12**



నార్కెట్ పల్లి పట్టణనికి చెందిన ఎశబోయిన రాములు శుక్రవారం అకాల మరణం చెందారు. నార్కెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ రాములు మృతదేహానికి పూలమాల వేసి శ్రంద్ధాజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో గ్రామ పెద్దలు, కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

# చిట్యాల మండల ఉపసర్పంచ్ వీరే..



**చిట్యాల రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించి 16 గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ లను ఎన్నుకున్నారు. మరో రెండు గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నిక పెండింగ్ లో ఉన్నాయి. ఆరెగూడెం జుంజు రాజు, ఏపూరు ఉప్పల సైదులు, బొంగోని చెర్వు సామిడి సాయిక్రిష్ణరెడ్డి, బోయగుబ్బ బొమ్మగోని లింగయ్య, చిన్నకాపర్తి బెల్లంకొండ లావణ్య, ఎలికట్టె మండలి శ్రీనువాస్, నేరడ మిర్యాల మహేందర్, పేరేపల్లి, అంతటి శివకుమార్, పిట్టంపల్లి నారగోని నాగరాజు, సుంకెనపల్లి కోసనం శేఖర్ రెడ్డి, తాళ్ళవెల్లెంల పామనగుళ్ళ సునీత, ఉరుమడ్ల ఉయ్యాల నరేష్ గౌడ్, వనిపాకల బద్దుల లింగస్వామి, వెలిమినేడు అంతటి స్వప్న, వెంబావి నక్క శివకుమార్, వట్టిమర్తి దూదిగామ భవానిలు ఉపసర్పంచులుగా ఎన్నికయ్యారు. గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ల ఎన్నిక జరగలేదని ఎంపీడీఓ ఎస్వీ జయలక్ష్మి తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన కర్కపల్లి నూతన సర్పంచ్ లక్ష్మీ..

**భూపాలపల్లి(గణపురం), డిసెంబర్ 12, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ రావును కలిసిన కర్కపల్లి సర్పంచ్ అంబాల లక్ష్మి -సాంభయ్యలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ నెల 11న తొలి దశ జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కర్కపల్లి గ్రామానికి చెందిన అంబాల లక్ష్మి-సాంభయ్య గెలపొందారు.వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. వారి వెంట ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ నగేష్, సాయిని నాగేశ్వరావు, రామారావు, లింగయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కొయ్యకాలుకు నిప్పు పెడుతుండగా ఎగిసి పడ్డ అగ్నికీలలు

## కాలిన గాయాలతో చికిత్స పొందుతూ రైతు మృతి





**హుజూర్ నగర్ క్రైమ్, డిసెంబర్ 12, ప్రభాత వార్త:** వరి పొలంలో వ్యర్థాలకు నిప్పు పెడుతుండగా ప్రమాదవశాత్తు మంటలు ఎగిసిపడి రైతు కు గాయాలై చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన ఘటన మండలంలోని వేపలసింగారం గ్రామంలో చోటు చేసుకుంది. బంధువులు, బాదితుడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేపలసింగారం గ్రామానికి చెందిన రైతు నందిగం వెంకటేశ్వర్లు (55) ఈ నెల 9 న తన పొలంలోని వరి కోసిన తరువాత కొయ్యకాలుకు గడ్డి వ్యర్థాలకి నిప్పు పెట్టాడు. అదే సమయంలో వేగవంతమైన గాలి వీయడంతో మంటలు ఎగిసి పడి పక్క పొలం కల్లం లో నూర్పిడి చేసి ఆరబోసిన వరి దాన్యం వైపు కు రాసాగాయి. మంటలు పెద్దఎత్తున ఎగిసి పక్క పొలంలోకి వ్యాపిస్తుండటంతో వరి దాన్యంకు నిప్పు అంటుకుంటుందని భావించి వెంకటేశ్వర్లు మంటలను ఆర్పడానికి ప్రయత్నించాడు. దీంతో వెంకటేశ్వర్లు కాళ్ళకు మంటలు అంటుకోవటంతో నడుంబాగం వరకు కాలి తీవ్రగాయాలు అయ్యాయి. సమీపంలోని రైతులు గమనించి మంటలను ఆర్పి కుటుంబ సభ్యుల కు సమాచారం ఇవ్వడంతో ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్తితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య , కొడుకు , కూతురు ఉన్నారు.చిన్నకారు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.

# అయ్యప్ప మాల ధరలకు అన్నప్రసాద వితరణ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12**



నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాల ధరల కోసం ఏర్పాటు చేస్తున్న నిత్య అన్నదాన కార్య క్రమంలో భాగంగా శుక్రవారం అయ్యప్ప స్వాములకు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గురుస్వామి బెల్లి వెంకన్న, బూరుగు సంతోష్, గోదాల మహేందర్ రెడ్డి, చిట్యాల రవిచంద్ర, బెల్లి సందీప్, పెరమళ్ళ రవి, రాదారపు యాదగిరి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులను సన్మానించిన జమా మజీద్ కమిటీ సభ్యులు

**చొప్పదండి ప్రభాతవార్త,**

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామ సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన కర్రె ప్రేమలత శ్రీనివాస్ దంపతులను రుక్మాపూర్ జమా మజీద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న మాజీ ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జహీరుద్దీన్ సోనీ ఫ్లెక్సీ నిర్వాహకులు మహమ్మద్ హనీఫ్ మహమ్మద్ ఆఫీస్ జమా మజీద్ అధ్యక్షులు కాజామీయా దస్తగిరి సలీం పలువురు మత పెద్దలు పాల్గొన్నారు

# చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ

**చింతలపాలెం (ప్రభాత వార్త) డిసెంబర్ 12:**

ఎన్నికల సమయంలో చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్నటువంటి మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఆర్ సి నందు స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులకు వార్డు మెంబర్ సభ్యులకి ఎన్నికల నియమావళి ప్రవర్తనాలపై అవగాహన సమావేశం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడితూ డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేస్తే వెంటనే కేసులు నమోదవుతాయని తెలిపారు.



రాత్రి వేళల్లో అనవసరంగా గుంపులు తిరగడం, క్యాంపులు ఏర్పాటు చేయడం, ఓటర్లపై ఒత్తిడి చేయడం చేసినవారిపై బైండోవర్ చర్యలు, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం, ప్రతిష్ట దెబ్బతీయే పోస్టులు చేస్తే ।గి ట్ట్మ్మి కింద కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేస్తే తక్షణమే అరెస్టులు చేపట్టనున్నట్లు తెలిపారు.

శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులను ముందుగానే గుర్తించి నిర్బంధ చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా జరుగేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, అభ్యర్థులు, కార్యకర్తలు చట్టాలను గౌరవించాలని, లేకపోతే చట్టం ముందు ఎవరైనా సమానమే అని ఎస్పీ స్పష్టం చేశారు. వారి వెంట డి ఎస్ పి శ్రీనివాసరెడ్డి, సీఐ ప్రతాప్ లింగం, చింతలపాలెం ఎమ్మార్వో సురేందర్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్రరావు, ఎంపీవో భూపాల్ రెడ్డి, ఎస్సై సందీప్ రెడ్డి, పరమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా, లైన్మెన్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో ముగిసిన ప్రచారం

**నడిగూడెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం మండలంలో ముగిసింది. మండలంలో రెండవ విడత పోలింగ్ ఈనెల 14న జరగనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఒక్కొక్క వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో 16 గ్రామపంచాయతీలకు పోలింగ్ జరగనుంది. వారం రోజులుగా ప్రచార పర్వంలో నిమగ్నమైన వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారానికి తెరవేశారు. మైకులతో మారుమోగిన వీధులన్నీ ప్రచారం ముగియడంతో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. మండలంలో ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ, సిపిఎం పార్టీలు పోటీలో ఉన్నాయి. ఇప్పటికే రెండు పర్యాయాలు ప్రచారం చేపట్టారు. ఇక పోలింగ్కు సిద్ధమవుతున్నారు. 16 గ్రామపంచాయతీలలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. నేడు మండల కేంద్రంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసేందుకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల వరకు పోలింగ్ సిబ్బంది మండల కేంద్రానికి చేరుకోనున్నారు. సాయంత్రానికి ఆయా గ్రామాలకు పోలింగ్ సిబ్బంది వెళ్లే విధంగా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. భారీ బందోబస్తు నడుమ ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల్లో వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. సమస్య ఆత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు ఒకవైపు అధికారులు మరోవైపు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.

## ఐదుసార్లు ఏకగ్రీవం

**నడిగూడెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీరంగాపురం గ్రామపంచాయతీ ఇప్పటివరకు ఐదుసార్లు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవమైనది. గ్రామస్తులంతా ఐక్యతగా ఉండి ఐదు పర్యాయాలు సర్పంచి వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతము పాటిబండ్ల రుక్మిణి ని సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో 980 మంది ఓటర్లు ఉన్నారు. 1981లో జరిగిన ఎన్నికల్లో బొడ్డుపల్లి గోపయ్య సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1990లో కొల్లు నాగేశ్వరరావు 2001లో కొల్లు రామారావు 2006లో మొక్క వెంకటరమణ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతము పాటిబండ్ల రుక్మిణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామస్తులంతా ఐక్యతతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నారు. గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరుగుతుంది.

## గ్రామాలకు చేరుకుంటున్న వలస ఓటర్లు

**నడిగూడెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

:పనుల నిమిత్తం ఉపాధి కోసం గ్రామాలను వీడి వెళ్లిన వలస ఓటర్లు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. వివిధ పార్టీల అభ్యర్థులు వలస ఓటర్లను రప్పించేందుకు కొందరికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో ప్రతి ఓటు కీలకమైనందున వాహనాలు పంపి వివిధ ప్రాంతాల నుంచి రప్పిస్తున్నారు. పనుల నిమిత్తం విజయవాడ, హైదరాబాదు, సూర్యాపేట, నల్లగొండ, చౌటుప్పల్ తదితర దూర ప్రాంతాలకు వెళ్లారు. ఏ ఓటరు ఏ గ్రామంలో ఉన్నారు వివరాలను సేకరించి ఫోన్లో మాట్లాడి ఓటు వేసేందుకు రావాలని సమాచారం ఇచ్చారు. దీంతో ఈనెల 14న పోలింగ్ ఉండడంతో వలస వెళ్లిన వారంతా గ్రామాలకు చేరుకుంటున్నారు. మొదటి విడతలో జరిగిన ఎన్నికల్లో కొందరు అభ్యర్థులు స్వల్ప మెజార్టీతో గెలిచిన సందర్భాలు ఉన్నాయి. దీంతో ఓటర్లందరినీ పిలిపించుకుంటున్నారు. ఖర్చుకు వెనకాడకుండా వలస ఓటర్లను రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## మునగాల మండలంలో ముగిసిన ప్రచారం

**మునగాల ,డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

మునగాల మండలంలో ఈ నెల 14 న నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం తొ ముగిసింది. తొలుత మండల వ్యాప్తంగా సర్పంచ్ అభ్యర్థులు వారి బలోపేతం నిరూపించుకునే దిశగా భారీ ర్యాలీ నిర్వహించారు. మండల వ్యాప్తంగా కలకోవ, నారాయణ గూడెం, తాడువాయి, విజయరాఘ పురం, గణపవరం, మునగాల, బరాఖతు గూడెం, నర్సింపురం గ్రామాల్లో అభ్యర్థుల లో భారీగా పోటీ నెలకొంది. దీంతో బలాబలాలు గ్రామాల్లో నిరూపించుకునే విధంగా ర్యాలీ తీసినట్లు తెలుస్తుంది. మండలంలో ఈదుల వాగుతుండ ఏకగ్రీవం మినహా 21 గ్రామాల పోటీ అభ్యర్థులు వారి యొక్క గెలుపు కొరకు పార్టీ బలంతోపాటు ధన బలం చూపుతున్నట్లు పలువురు తెలుపుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గ్రామాల్లో ఓటర్లు ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక పై నిర్ణయాన్ని తీసుకోవడంతో గెలుపు ఎవరిది ఉంటుందోనని అర్థం కాని పరిస్థితిలో అయోమయానికి గురవుతున్నారు.

## 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

**మునగాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలైనట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7 నుండి 12 వరకు మండల పరిషత్ కార్యాలయం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ నమోదు కార్యక్రమంలో విధుల్లో ఉన్న వారు 201 దరఖాస్తు చేసుకుని ఓట్లు వినియోగించుకున్నట్లు చెప్పారు. ఈ నెల 14 నిర్వహించే ఎన్నిక కు ఓటర్లు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మండల వ్యాప్తంగా ఓటర్లు ఓటు హక్కును వినియో గించుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరు



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

ప్రజా కార్మిక సమస్యలపై, దోపిడీపై సిపిఐ పార్టీ పోరాడుతుందని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు, ఆవిర్భావ వేడుకల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పెట్టుబడిదారీ బడా భూస్వాము ల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ పార్టీ మొదటినుంచి పోరా టంలో ముందుందని కార్మిక కర్షక పేద వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపిం చి శత వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26న సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంద ర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా 3 లక్షల మందితో భారీ బహిరంగ సభ నూతన సంవత్సరం జనవరి 18న ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవర, మామిడి వెంక య్య, సోమగాని కృష్ణ జడ వెంక న్న, జక్కుల రమేష్, ఎల్లావుల రమేష్, చక్రాల స్టాలిన్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేష్ గౌడ్ ను ఆదరించండి

### ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేవల్ఎన్ ప్రసాద్

**అనంతగిరి డిసెంబర్ 12 ప్రభాత వార్త:**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని పాలవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేవల్ఎన్ ప్రసాద్ శుక్రవారం పర్యటించారు.గ్రామం అభివృద్ధి కోసం యువకుడు విద్యావంతుడు మట్టపల్లి నరేష్ గౌడ్ ను భారీ మెజార్టీతో గ్రామస్తులు గెలిపించాలని కోరారు.ఎన్నారై బెల్లంకొండ రవి సహకారంతో నరేష్ గౌడ్ ను గెలిపించుకుంటే గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజకవర్గం కోదాడ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలు ఇప్పటికే గ్రామస్తులకు అందుతున్నాయని భవిష్యత్తులో ఇంకా పూర్తిస్థాయిలో మరిన్ని పథకాలను అందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటేనే సాధ్యమవుతుందన్నారు.ప్రజలు గమనించి నరేష్ గౌడును గెలిపించుకోవాలన్నారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...

**. కోదాడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



మండలంలో ఆదివారం జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను బెదిరించడం, డబ్బు లేదా మద్యం పంపిణీ చేయడం, గుంపులుగా తిరగడం వంటి ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కౌంటింగ్ అనంతరం ఎటువంటి ర్యాలీలకు, విజయోత్సవ సంబరాలకు అనుమతి లేదని, గెలిచిన ఓడిన అభ్యర్థులు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ ఈనెల 17 వరకు ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల కు ఆటంకపరిస్తే కఠిన చర్యలు తప్పవు

**మునగాల ,డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

ఎన్నికల నిబంధనల కు ఆటంకపరిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పకడ్బందీగా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించి అధిక సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారుల కు ప్రతి ఒక్కరుసహకరించాలన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలకు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు అన్నారు. పల్లెలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లు సహకరించాలన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని వాటిని ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా స్వీకరించాలన్నారు.

# బారాస అభ్యర్థుల గెలుపు.. అభివృద్ధికి మలుపు.

త్రిపురారం, డిసెంబర్ 12. ప్రభాతవార్త:.

గ్రామ స్వరాజ్య స్థాపన ధ్యేయంగా గ్రామాల సమగ్ర అభివృద్ధికి పాటుపడే బారాస అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయయాలని ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాగడప, డొంక తండా గ్రామాలలో బారాస బలపరిచిన అభ్యర్థులు సఫియా బేగం,ధనావత్ బిచ్చు నాయక్ ల విజయాన్ని కాంక్షి స్తూ వారికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారాస హయాంలోని గ్రామాల అభివృద్ధి జరిగిందని అదే అభివృద్ధి కొనసాగాలంటే బారాస అభ్యర్థు లను గెలిపించి రాబోయే ఎన్నికల్లో బలపరిచిన కేసీఆర్ ప్రభుత్వ ఏర్పాటు లో



భాగస్వాములు కావాలన్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థ ప్రజా సేవకులైన బారాస బలపరిచిన అభ్యర్థుల ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, నాయకులు పోష బో యిన సైదులు, రేవురి కోటయ్య తదితరులున్నారు.




## ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని ప్రభత్వు ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాల, వెబర్ చైల్డ్ హోం పాఠశాలల్లో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం, కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు చెందిన సుమారు 550 మందికి డా॥జయంత్‌కుమార్, డా॥శివలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్‌రావు, ఉపాధ్యాయు భవన, రాంరెడ్డి, వైద్య సిబ్బంది, దివీస్ ప్రతినిధులు ఎస్. సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించండి

త్రిపురారం,డిసెంబర్ 12. ప్రభాతవార్త:.



గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 14న నిర్వహించనున్న ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన స్టేజ్2 పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని ఎన్నికలు నిర్వహించవలసిన 24 గ్రామపంచాయతీల్లోని సర్పంచు 208 వార్డు సభ్యుల పదవులకు నిర్వహించనున్న ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ జరిగే 24 గ్రామపంచాయతీలను 11 రూట్లు నాలుగు జోన్లుగా విభజించి 24 మంది స్టేజ్2 ఆఫీసర్ల పర్యవేక్షణలో ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నందున ఆయా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు స్థానిక పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ నిర్వహణ అనంతరం కౌంటింగ్ అవసరమైన ఏర్పాట్లను చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఓటర్లు 11 రకాల గుర్తింపు కార్డులతో పోలింగ్ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున 100 మీటర్ల దూరంలో ప్రజలు ఉండేలా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, వాటర్ బాటిల్స్, ఇతర పేపర్లతో పాటు మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ రమావత్ రవి నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఎస్సై కైగూ రి నరేష్, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ తదితరులున్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




సూర్యాపేట టౌన్, డిసెంబర్12, ప్రభాతవార్త:

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిబెతేల్ చర్చి పాస్టర్ తో కలిసి సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి ముందుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు .శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ఉండాలని యేసుక్రీస్తు సందేశం ఇచ్చారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి యండి ఫసియోద్దీన్ ముక్రం,మార్కెట్ సిబ్బంది, క్రిస్టియన్ సహోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రచార హోరు

### .అభ్యర్థుల గెలుపు కోరుతూ ఎమ్మెల్యే తనయుడి ప్రచారం.



మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఈ నెల 14న జరుగనున్న రెండో విడుత ఎన్నికల ప్రచారం శుక్రవారంతో ముగిసింది. నామినేషన్ల దాఖలు అనంతరం ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు వారం రోజులుగా తమ అనుకూల పార్టీ మద్దతుదారులైన నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ప్రచారంలో చివరిరోజు మిర్యాలగూడ మండలం లక్ష్మి మ్మపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆవుల హనుమంత రెడ్డి, రుద్రారం సర్పంచ్ అభ్యర్థి షేక్ భానుల గెలుపు కోరుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే తనయుడు బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డి భారీ ర్యాలీ చేపట్టి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి తమ గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలని ప్రజలను కోరారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ విస్తృత సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం పని తీరును గుర్తించి లబ్ధిదారులు అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మీ ఆడబిడ్డను... ఓటేసి ఆశీర్వదించండి.

. గ్రామాన్ని ప్రగతి పథంలో నిలుపుతా

మిర్యాలగూడ డిసెంబర్ 12 ప్రభాతవార్త:



మీ ఆడబిడ్డను... ఓటేసి ఆశీర్వదించండి....మన గ్రామాన్ని ప్రగతి పథంలో నిలుపుతానని బిఆర్ఎస్, వామపక్షాలు బలపరిచిన రుద్రారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిని మట్టపల్లి సైదమ్మ చంద్రశేఖర్ అన్నారు. తగెలుపు కోరుతూ శుక్రవారం పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడారు. రుద్రారం గ్రామ సమగ్ర అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వాలని, ఉంగరం గుర్తుకు ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మట్టపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు కుర్ర సాయి యాదవ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహన



**గరిడేపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల ఖర్చులకు సంబంధించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా తెలుసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్‌లో అభ్యర్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధానం, ఖర్చుల పరిమితులు, ఎన్నికల నియమావళి తదితర అంశాలను వివరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం 5,000 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు గరిష్ఠంగా 1.50 లక్షలు, వార్డు సభ్యులు 30 వేల రూపాయలలోపు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించి ఏర్పాటైన ప్రత్యేక బ్యాంక్ ఖాతా ద్వారా మాత్రమే అన్ని లావాదేవీలు జరగాలని సూచించారు. గెలిచినా, ఓడిపోయినా ప్రతి అభ్యర్థి ఫలితాలు వెలువడిన తేదీ నుంచి 45 రోజుల్లో పూర్తి ఖర్చుల వివరాలు సమర్పించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. దీంతోపాటు ఏజెంట్ల నియామకం, ప్రచార నియమాలు, ఓట్ల లెక్కింపు, ఎన్నికల వ్యయం వంటి అంశాలను వివరిస్తూ ప్రచార వాహనాలు, లౌడ్‌స్పీకర్లకు అనుమతి తప్పనిసరి అని, ఇందుకు తహసీల్దార్‌ను సంప్రదించాలని సూచించారు. అనుమతి లేకుండా ప్రచారం చేస్తే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం వంటి చర్యలు తీవ్రమైన కేసులుగా పరిగణించబడతాయని, ఇటువంటి కేసులు సులభంగా పరిష్కారం కానని స్పష్టం చేశారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ప్రచారం నిర్వహించాలి. పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. ఎన్నికల అనంతరం తక్షణమే విజయోత్సవాలు నిర్వహించకూడదని, డిసెంబర్ 18 తర్వాత మాత్రమే వాటికి అనుమతి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐ చరమంద రాజు, తహసీల్దార్ స్రవంతి, ఎంపీడీఓ వనజ, ఎస్ఐ నరేశ్, మాస్టర్ టీచర్ సందీప్, దయాకర్, ఆర్ ఐ రాంబాబు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి క్రికెట్ లో ప్రతిభ కనబరిచిన మరియానికేతన్ విద్యార్థులు



**చండూరు,12 డిసెంబర్, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల మరియా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు లెవెన్ క్రికెట్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచి ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిస్టర్ లూసి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి ఆటల పోటీల్లో పాల్గొని ముమ్ముందు విజయాలు మరిన్ని సాధించాలని అన్నారు. క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని, క్రీడల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ పద్మ లత, ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన, సిస్టర్ తెరిస్సా సిస్టర్ సింధు, సిస్టర్ ఆరోగ్య, పాలకూరి గణేష్, బోడ లింగస్వామి, సిద్ది నాగరాజు, పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్



**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 12 ( ప్రభాత వార్త)**

ఖమ్మం గాంధీ చౌక్ 36 డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారం రాఘవ సినిమా హాల్ రోడ్డు నందుగల శివాలయం పక్కన సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ జంగాల సునీల్ ఉచిత మెగా క్యాంపు నిర్వహించబడినది. ఈ క్యాంపుకు అత్యధిక సంఖ్యలో వచ్చి షుగర్ టెస్ట్ మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకొని ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు ప్రతి ఒక్కరికి బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ పిల్లుట్ల కృష్ణ, పట్టణ నాయకులు మామిడాల వెంకటేశ్వర్లు, మధు, ఎల్లయ్య పాల్గొన్నారు

## మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య కు మాతృవియోగం



**కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పండితాపురం గ్రా మానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ మం డల అధ్యక్షులు చల్ల మల్లయ్య మాతృ మూర్తి చల్లా పుల్లమ్మ (75) మృతి చెందా రు. అనారోగ్య కారణాలతో పుల్లమ్మ మృతి చెందిన సమాచారం తెలుసుకున్న తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయి గూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకు లు మద్దినేని రమేష్ బాబు, షేక్ ఫత్తే మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి, కొమ్మినేపల్లి సర్పంచ్ అభ్యర్థి ధరావత్ అనురాధ, బానోత్ నరసింహ నాయక్ పుల్లమ్మ మృతదేహంపై శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు. పుల్లమ్మ మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. చల్ల మల్లయ్య కుటుంబ సభ్యులు పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దని అండ గా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జక్కం పూడి వెంకటేశ్వర్లు, దొడ్ల వేణు, తోటకూరి భద్రయ్య, కొమ్మినేని శ్రీనివాసరావు, జన్నార పు లింగయ్య, దిండిగల శబరినాథ్, నాగండ్ల జగ్గయ్య, గ్రామస్తులు, రాజకీయ పక్షాల నాయకులు పాల్గొని పుల్లమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. పుల్లమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## హామీలతో మోసం చేసిన కాంగ్రెస్

### - ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**నర్మెట, డిసెంబరు 12 ప్రభాతవార్త :**

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం బొమ్మకూరు హనుమంతపురం మల్కపేట వెల్దండలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ఆయన బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. వందలహామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్కటి సరిగా అమలు చేయలేదని ప్రజలు గమనించాలని కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగారావు, ఇమ్మడి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యకాలుకు నిప్పు పెడుతుండగా ఎగిసి పడ్డ అగ్నికీలలు

### కాలిన గాయాలతో చికిత్స పొందుతూ రైతు మృతి

**హుజూర్ నగర్ క్రైమ్, డిసెంబర్ 12, ప్రభాత వార్త:**

వరి పొలంలో వ్యర్థాలకు నిప్పు పెడుతుండగా ప్రమాదవశాత్తు మంటలు





ఎగిసిపడి రైతు కు గాయాలై చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన ఘటన మండలంలోని వేపలసింగారం గ్రామంలో చోటు చేసుకుంది. బంధువులు, బాధితుడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేపలసింగారం గ్రామానికి చెందిన రైతు నందిగం వెంకటేశ్వర్లు (55) ఈ నెల 9 న తన పొలంలోని వరి కోసిన తరువాత కొయ్యకాలుకు గడ్డి వ్యర్థాలకి నిప్పు పెట్టాడు. అదే సమయంలో వేగవంతమైన గాలి వీయడంతో మంటలు ఎగిసి పడి పక్క పొలం కల్లం లో నూర్పిడి చేసి ఆరబోసిన వరి దాన్యం వైపు కు రాసాగాయి. మంటలు పెద్దఎత్తున ఎగిసి పక్క పొలంలోకి వ్యాపిస్తుండటంతో వరి దాన్యంకు నిప్పు అంటుకుంటుందని భావించి వెంకటేశ్వర్లు మంటలను ఆర్పడానికి ప్రయత్నించాడు.

దీంతో వెంకటేశ్వర్లు కాళ్ళకు మంటలు అంటుకోవటంతో నడుంబాగం వరకు కాలి తీవ్రగాయాలు అయ్యాయి. సమీపంలోని రైతులు గమనించి మంటలను ఆర్పి కుటుంబ సభ్యుల కు సమాచారం ఇవ్వడంతో ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్తితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య , కొడుకు , కూతురు ఉన్నారు. చిన్నకారు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.

## రెండవ విడత ఎన్నికల దృష్ట్యా మద్యంషాపుల మూసివేత

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మద్యం దుకాణాలపై తాత్కాలికంగా మూసివేత ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్, టీఎస్ ఎక్సైజ్ చట్టం-1968 నిబంధనల ప్రకారం ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సమయాలలో గ్రామ పంచాయతీల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా సంబంధిత మండలాల్లోని ఎ4, 2బి బార్లు, రెస్టారెంట్లు, కల్లు షాపులను మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. రెండవ విడతలో భాగంగా జిల్లాలోని జనగామ, నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల్లో శుక్రవారం సాయంత్రం 5గంటల నుంచి పోలింగ్, కౌంటింగ్ ముగిసే వరకు మద్యం దుకాణాలు మూసివేయ ాలని తెలిపారు. ప్రతీ ఒక్కరు ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని కోరారు.

# అమ్మా నీ పూజ ఫలించింది... నీ కష్టం వృధా కాలేదు...

### నీ రుణం తీర్చుకుంటా... పెద్ద కొడుకులందరికీ అండగా ఉంటా జేరిపోతుల భరత్

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12** స్థానిక సంస్థలు ఎన్నికలలో భాగంగా ఈనెల 11న నిర్వహించిన మొదటి విడత ఎన్నికల్లో నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జేరిపోతుల భరత్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి తన ప్రత్యర్థి పై అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధిం చారు. జేరిపోతుల భరత తన గెలుపులో తన తల్లిదే ముఖ్య పాత్ర అని కొనియాడారు. తన గెలుపు ఖరారు కాగానే తొలుత తన తల్లి దగ్గరకు వచ్చి అమ్మా నీ పూజ ఫలించింది,నేను నీ రుణం తీర్చుకుంటా అని తల్లి పాదాలకు సాష్టాంగ నమస్కారాలు చేసి దీవెనలు తీసుకున్నాడు. గురువారం ఎన్నికల లెక్కింపు రాత్రి వరకు కొనసాగింది. ఎన్నికలలో నార్కట్పల్లి గ్రామానికి చెందిన జేరి పోతుల భరత్ ఘన విజయం సాధించాడు. దీంతో గ్రామంలో, పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి.పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు బాణాసంచాలు కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ తన తల్లి ఎన్నో సంవత్సరాల నుండి నార్కట్పల్లి బస్టాండు వెనుక ఉన్న శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతినిత్యం వేకువ ఝామునే లేసి తన కొడుకు చేసే పనుల్లో విజయం సాధించాలని, ఎన్నో రకాలుగా పూజలు చేసిందని, ఎన్నో రోజులు ఉపవాసాలు ఉండి తను విజయానికి పూజలు



నిర్వహించి ఈరోజు తన విజయానికి ఆ భగవంతుడు ఆశీర్వదించేందుకు ఆమె వారధిగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి కారణం మా అమ్మ పూజలే కాకుండా, నార్కట్పల్లిలో తన మీద అభిమానంతో ప్రజలు ఓటు వేసి ఘనవిజయం అందించారని, వారు అందించిన విజయాన్ని మరువనని, వాళ్ళ కష్టాల్లో పెద్దకొడుకుగా పాలుపంచుకొని రుణము తీర్చు కుంటానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కృపతో, అండదండలతో ఈ విజయం సాధించానని, ఆయనకు ఇచ్చిన మాటని నిలబెడతానని ప్రజలందరికీ న్యాయం చేకూరే విధంగా కృషి చేస్తానని, ఎంఎల్ఏ వీరేశం మాట పోనీయకుండా నిలబడతానని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్యకు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సటు సత్తయ్య కు,కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు అందరికీ ప్రత్యేక వందనాలు తెలిపారు.

# కట్టంగూర్ మండలంలో గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు వీరే

**కట్టంగూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



మండలంలో గురువారం పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిస్తాయి 22 గ్రామ పంచాయతీ లకు గాను 20 గ్రామపంచాయతీ సర్పంచులకు ఎన్నికలు జరిగాయి 2 గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భాస్కర్లబాయి, ఇస్మాన్ పల్లి, పిట్టంపల్లి, ముత్యాలమ్మగూడెం, మునుకుంట్ల, పందనపల్లి, కురుమర్తి, గార్లబాయిగూడెం, నల్లగుంటపోలు,రామచంద్రాపురం, పరడ, దుగినెల్లి సర్పంచులు గా 12 మంది గెలుపొందగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా కట్టంగూరు, చెరువు అన్నారం, బొల్లెపల్లి, నారగూడెం కలిమెర గ్రామాల సర్పంచులు 5గురు విజయం సాధించగా, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా పామన గుండ్ల, ఐటిపాముల, ఈదులూరు, ఎర్రసానిగూడెం, మల్లారం గ్రామాల సర్పంచులు 5గురు గెలుపొందారు. కట్టంగూర్ సర్పంచ్ గా ముక్కామల శ్యామల శేఖర్, ఐటిపాముల సర్పంచ్ గా బెల్లి సుధాకర్, ఉపసర్పంచ్ గా గోపగాని లింగమ్మ, భాస్కర్ల బాయ్ సర్పంచ్ గా ఎన్నా మోనిక వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ గా కత్తుల సంధ్య, బోల్లపల్లి సర్పంచ్ గా వల్లపు వెంకటనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ గా గాదగోని రవి, చెరువు అన్నారం సర్పంచ్తి గా చిలుముల సైదులు, ఉపసర్పంచ్ గా పోన్న శిరీష, దుగునేల్లి సర్పంచ్ గా మల్లబోయిన యాదయ్య (ఏకగ్రీవం), ఉప సర్పంచ్ గా వనం శ్రీలత, ఈదులూరు సర్పంచ్ గా ఇప్పలపల్లి అనిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా చింత నాగార్జున, ఎరసానిగూడెం సర్పంచ్ గా ఆకిటి శంకర్, ఉపసర్పంచ్ గా పులకరం పూజిత, గార్లబాయిగూడెం సర్పంచిగా తేలు సత్తయ్య, ఉప సర్పంచ్ గా శిరీషాల సాయి ప్రతాప్, ఇస్మాయిల్ పల్లి సర్పంచ్ గా మాద మమత సైదులు, ఉప సర్పంచ్ గా అలుగుబెల్లి శేఖర్ రెడ్డి, కలిమెర సర్పంచ్ గా తోటకూరి జలేంద్ర యాదయ్య, ఉపసర్పంచ్ గా కమ్మంపాటి లింగమ్మ, కురుమర్తి దార సత్తెమ్మ బిక్షం, ఉపసర్పంచ్ గా నూకల రాములు, మల్లారం సర్పంచ్ పెద్ది నాగమణి మల్లేష్ (ఏకగ్రీవం), ఉప సర్పంచ్ గా దండంపల్లి జగదీష్, మునుకుంట్ల సర్పంచ్ గా గుల్లి నరేష్, ఉపసర్పంచ్ గా కడారి మల్లేష్, ముత్యాలమ్మగూడెం సర్పంచ్ గా సుంకరబోయిన సంధ్యా వెంకన్న, ఉపసర్పంచ్ గా డెంక శంకరయ్య, నల్లగుంటబోలు సర్పంచ్ గా పొన్న సత్యనారా యణ, ఉపసర్పంచ్ గా తెడ్ల లింగయ్య, నారెగూడెం సర్పంచ్ గా కురిమిళ్ళ మల్లేష్, ఉప సర్పంచ్ గా దుప్పెల్లి శంకరయ్య, పామనగుండ్ల సర్పంచ్ గా వడ్డే మాధవి సైదిరెడ్డి, ఉప సర్పంచ్ గా బండారు నవనీత, పందెనపల్లి సర్పంచ్ గా కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ గా గద్దపాటి వీరేందర్, పరడా సర్పంచ్ గా కొలిపాక సురేందర్ గౌడ్, ఉపసర్పంచ్ గా కాసర్ల ఝాన్సీ, పిట్టంపల్లి సర్పంచ్ గా కనకాల వాణి కేశవులు, ఉపసర్పంచ్ గా పల్నాటి సుష్మ, రామచంద్రాపురం సర్పంచ్ గా కొవ్వాకుల రాంబాబు ఉపసర్పంచ్ గా నీలం సాయిలు ఎన్నికయ్యారు. కాగా కట్టంగూరు ఉపసర్పంచ్ ఎన్నిక శుక్రవారం సభ్యులు ఎవరు సమావేశానికి హాజరు కాకపోవడంతో వాయిదా పడినట్లు ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు తెలిపారు. శుక్రవారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేషాన్ని పందెనపల్లి సర్పంచ్ గా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12**

ప్రజలు పార్టీ మీద ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతగా గెలిచిన ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ 13వ వార్డు సభ్యునిగా పోటీ చేసిన మట్టిపల్లి శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. తన విజయానికి సహకరించిన శాసనసభ్యులు వేముల వీరేశం కు ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అత్యధిక మెజారిటీతో గెలిచినందుకు అభినందిస్తూ ఎమ్మెల్యే వేముల వీరేశం శ్రీనివాసులుకు మిఠాయిలు తినిపించి, ఘనంగా సన్మానించి అభినందించారు... నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ గా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన జరిపోతుల భరత్ ను మండల ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా భారత్ మాట్లాడుతూ తన గెలుపులో ఆర్యవైశ్యులది ఎంతో కీలక పాత్ర అని,వారికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానని వాగ్దానం చేశారు. 13వ వార్డు సభ్యునిగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన మట్టిపల్లి శ్రీనివాసులు ఆర్యవైశ్య నాయకులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామంలో ఆర్యవైశ్యుల సమస్యలకు పరిష్కారాలు చూపేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య నాయకులు దోసపాటి ప్రసాద్,చల్లా వాసుదేవ్, దోసపాటి కోటయ్య, అలంపల్లి కిషన్, బూర్గు జనార్ధన్, అమరవాది రాములు, ఇడుకుల్ల భిక్షమయ్య,దోసపాటి రఘు, వేణు, నల్లగొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# రాములు మృతి పట్ల సంతాపం ఆర్థిక సహాయం


**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12**



నార్కెట్పల్లి పట్టడానికి చెందిన ఏష బోయిన రాములు శుక్రవారం అకాలమరణం చెందారు. హాయ్ అమృత పట్ల సంతాపం తెలిపారు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు. వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు నివాళులర్పించిన వారిలో జక్కలి వెంకన్న,ఆది మల్లయ్య, జెనిగ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.


# నిష్కళంకమాత దేవాలయ వార్షిక మహోత్సవం

**కట్టంగూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త,**



కట్టంగూరు మండలం చిన్నపురి గ్రామ నిష్కళంక మాత దేవాలయ వార్షిక మహోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. విచారణ గురువు ఫాదర్ లీనో కాల్వ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు క్రైస్తవ విశ్వాసులు తమ గ్రామాన్ని,గ్రామ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన గ్రామస్తులంతా తమ గ్రామానికి చేరుకుని పండుగ సంబరాలలో పాల్గొంటున్నారు. శనివారం ఉదయం నల్గొండ క్రైస్తవ పీఠాధిపతులు ఘన శ్రీ కరణం దమన్ కుమార్ పూజ్య గురువులతో కలసి దివ్య బలి పూజ నిర్వహిస్తారని, మధ్యాన్నం మొక్కుబడులు చెల్లించుట, సాయంత్రం మేరీ మాత విగ్రహంతో గ్రామ వీధుల్లో భక్తిభావంతో ప్రార్ధన గీతాలతో ప్రదక్షిణ ఉంటుందని విచారణ గురువులు తెలిపారు.

# గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12** తొలివిడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మండలంలోని అక్కనపల్లి గ్రామ సర్పంచిగా తమ మీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ నూతనంగా సర్పంచ్ గా గెలుపొందిన నవ్య రాజు యాదవులు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ విజయానికి సహకరించిన గ్రామ ప్రజలు పాలకవర్గ సభ్యులు అభిమానులు నాయకులు కార్యకర్తలు అందరికి కూడా ధన్యవాదాలు తెలుపుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని విశ్వాసాన్ని కాపాడుతూ గ్రామ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విధులు నిర్వహించే సిబ్బందికి మూడవ విడత ర్యాండ్ మై జేషన్ నిర్వహణ



**నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 12**

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండలాలకు సంబంధించి సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి సమక్షంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించడం జరిగింది.ఈ నెల 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి .ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే పైన పేర్కొన్న 10 మండలాలలో ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకుగాను 2898 మంది ప్రీసైడింగ్ అధికారులు ,3334 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు అవసరం కాగా, ఇందుకు సంబంధించి ఆయా మండలాల వారిగా 2418 బృందాలను ఏర్పాటు చేస్తూ ర్యాండమైజేషన్ ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తోపాటు, స్థానిక సంస్థల ఇంచార్జ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పంచా యతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు, ఎన్ ఐ సి అధికారి ప్రేమ్ తదితరులు ఉన్నారు. అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ ,ఇతర అధికారులు ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ పేద విద్యార్థుల విద్యకు భవిష్యత్తులో భద్రత లాంటిది

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త డిసెంబర్ 12** శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ పేద విద్యార్థుల విద్య కు భవిష్యత్ లో భద్రత లాంటిదని అన్నారు .అలాంటి స్కాలర్షిప్ లను అందించడంలో జాప్యం చేయకుండా వేగవంతం చేయా లి. మండల విద్యాధికారులు (ఎంఈఓలు), సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులు, లీడ్ బ్యాంకు అధికారులు విద్యార్థులకు ప్రభుత్వం అందించే వివిధ స్కాలర్షిప్ పథకాల అమలు వేగవంతం చేయా లని చెప్పారు. ఉపకార వేతనాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలు, సామాజికఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఇవి అత్యంత కీలకమని అన్నారు.అందువల్ల స్కాలర్షిప్ల అప్లికేషన్ల పై సమీక్ష, ధృవీకరణ, ఫండ్ విడుదలలన్నీ నిర్దిష్ట గడువుల్లోనే పూర్తి చేయాలన్నారు.ఏ విద్యార్థి సాంకేతిక కారణాలతో, పత్రాల లోపాలతో ,లేదా డేటా ఎంట్రీ సమస్యలతో బెనిఫిట్ కోల్పోకుండా చూసు కోవడం ప్రతి ఎంఈఓ ప్రధాన బాధ్యత అని అన్నారు. తహసిల్దార్లు త్వరగా విద్యార్థు లకు కుల ధ్రువీకరణ పత్రాలను ఇచ్చే విధంగా చూడాలని, ఇప్పటి వరకు 50 శాతం టార్గెట్ పూర్తి చేసిన మండలాలు 100 దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. స్కాలర్షిప్ మంజూరు లో ఆలస్యం విద్యార్థి చదువు మీద నేరుగా ప్రభావం చూపు తుందన్నారు. ప్రభుత్వ నిధులు సమయానికి విద్యార్థుల ఖాతాల్లో జమ కావడం మనందరి బాధ్యతని అన్నారు.ఈ సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్. జె. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి , జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శశికళ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, పాల్గొన్నారు.

# వడ్డే సైదిరెడ్డి దంపతులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త,**




టిఆర్ఎస్ కట్టంగూర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామన్ గుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి సతీమణి వడ్డే మాధవి సైదిరెడ్డి గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పామనగండ్ల సర్పంచిగా ఘన విజయం సాధించడంతో శుక్రవారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డే మాధవి సైదిరెడ్డిలతోపాటు నూతన పాలకవర్గ సభ్యులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తిని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వారికి శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అభివృద్ధి పనుల్లో అంకితభావంతో పనిచేయాలని ఆయన ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, మాజీ ఉప సర్పంచి చెరుకు నరసింహ, గుండాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీతో గెలిచిన శ్రీనివాస్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12**

మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం నార్కెట్పల్లి మండలంలో నిర్వహించిన ఎన్నికల్లో నార్కెట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ 14 వార్డుల ఫలితాలు వెలువడి సర్పంచ్ అభ్యర్థి ఎన్ని కయ్యేందుకు అర్ధరాత్రి వరకు సమయం అయింది. మొత్తం 14 వార్డులలో 13వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన మట్టిపల్లి శ్రీనివాస్ అన్ని వార్డుల్లో కంటే అత్యధిక మెజార్టీతో గెలుపు సాధించారు. తన గెలుపుకు సహకరించినందుకు గాను మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి తన విజయానికి కృషి చేసినందుకు గాను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల ఉషయ్య ఆయనకు మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తన విజయానికి కృషి చేసిన ముఖ్య నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు షర్టు సత్తయ్యను కలిసి తన విజయానికి సహకరించినందుకుగాను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని అన్నారు. ఆయన వెంట మండల ఆర్యవైశ్య నాయకులు దోసపాటి ప్రసాద్, చల్ల వాసుదేవ్, దోసపాటి కోటయ్య, అలంపల్లి కిషన్,బూర్గు జనార్ధన్, అమరవాది రాములు, ఇడుకుల్ల బిక్షమయ్య, దోసపాటి రఘు, నల్లగొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# విశ్వ మానవ ఆరోగ్య రక్షణ, చట్టాలపై అవగాహన

**నల్గొండ టౌన్ డిసెంబర్ 12, ప్రభాత వార్త:**



నల్గొండ జిల్లా ఆస్పత్రి నందు "విశ్వ మానవ ఆరోగ్య రక్షణ మరియు చట్టాలపై అవగాహన" దినోత్సవం సందర్భంగా భీమార్జున్ రెడ్డి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గారి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి అక్షరాస్యత ఎంత అవసరమో "లీగల్ లిట్రసి" అనగా చట్టాలపై అవగాహన కూడా అంతే అవసరమని ఇది ఉంటేనే మనిషి ఆత్మగౌరవం తోటి సమాజంలో తలెత్తుకొని అందరితో సమానంగా తమ హక్కులను కాపాడుకుంటూ, ఎవరివల్ల అన్యాయానికి గురికాకుండా బ్రతకగలుగుతారు. దీనికోసమే డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పనిచేస్తుందని మా సేవల్ని వినియోగించు కోగలరని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ నాగేష్ ఇంచార్జి సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఒక హక్కుగా మన భారత రాజ్యాంగం పీఠికలో ఉందని, దీనికి అనుగుణంగానే పల్లె దావకానలు, బస్తీ దవఖానాలు,సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సి.ఎచ్.సి. లు, ఏరియా హాస్పిటల్స్ జిల్లా ఆస్పత్రులు ఏర్పాటు చేసి డాక్టర్స్ ద్వారా నర్సుల ద్వారా ఏఎన్ఎం ల ద్వారా ఆశా కార్యకర్తల ద్వారా ప్రజలందరికి ఆరోగ్యాన్ని 24 గంటలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. చివరగా డాక్టర్ తిరుపతిరావు జిల్లా మాస్ మీడియా అధికారి మాట్లాడుతూ.. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, గర్భవిచ్చితి యాక్ట్, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, సి.ఒ.టి.పి.చట్టాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసు పత్రిలోని డాక్టర్లు, సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

## ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి డిశంబర్ 12ప్రభాత వార్త :** సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. తీదేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాయితీ కవిత జితేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కత్తెర గుర్తు చూయిస్తూ బ్యాలెట్ నమూనా లతో ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్తోనే పల్లె ప్రగతి సాధ్యమ వుతుందని గ్రామాల్లో మౌలిక సదుపా యాలతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. చింతపల్లి మండలంలో అన్ని గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, దాసరి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## వాహనాల తనిఖీ

బీబీనగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా సరిహద్దులోని కొండమడుగు మెట్టు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో సీఐ ప్రభాకర్ రెడ్డి, ఆర్‌ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా, జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. హైదరాబాద్ - యాదాద్రి జిల్లా సరిహద్దు కావడంతో అభ్యర్థులు మద్యం, నగదు, బహుమతులు రవాణా చేసే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని



ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ డే

హాజరైన ప్యానల్ అడ్వకెట్లు, డాక్టర్లు

రామన్నపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త



లీగల్ సర్వీసెస్ అథారిటీ అధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ డే కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం, మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో మండల పరిధిలోని మునిపంపులలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశ్విన్ కుమార్, డాక్టర్ కల్యాణి ల సమక్షంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోక సబిత లు కలిసి యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే 2025 సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం అక్కడ న్యాయ సేవా అధికార సంస్థ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ దేవేందర్, డాక్టర్ మాధవ చారి ల సమక్షంలో ప్యానల్ లాయర్ మామిడి వెంకట్ రెడ్డి, గడ్డం నర్సింహా, వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోక సబిత లు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా న్యాయ సేవల అధికార సంస్థ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి, ఆరోగ్య శాఖ అధికారుల సమన్వయంతో ప్రజలకు చట్టపరమైన, ముఖ్యంగా మాతాశిశు ఆరోగ్యం, అత్యవసర సేవలు మరియు ఉచిత చికిత్స అందుబాటులో ఉన్న వ్యాధులకు సంబంధించిన హక్కులను తెలియజేసి, జాతీయ ఆరోగ్య పథకాల కింద ఉచిత చికిత్స గురుంచి తెలిపి న్యాయ సేవా అధికార సంస్థ చేసే పనులు, వాటి ఉపయోగం, వినియోగాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండు ఆసుపత్రులలో గల డాక్టర్లు, వైద్య సిబ్బంది, సిస్టర్స్, స్టాఫ్ నర్స్, శానిటేషన్ సిబ్బంది, వివిధ విభాగాల నుండి సిబ్బంది, ఒపి కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలు, జనరల్ వార్డులో ఉన్న పేషెట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



అడ్డగూడూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ శేషగిరిరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా వరకు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎస్ఐ వెంకట్ రెడ్డి, డీటీ. నర్సింహా రావు, ఎంపీవో ప్రేమలత, ఏపీఎం కళావతి హరికిషన్ రావు, ఆర్ఐ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిషేదం సరే.. నియంత్రణ ఏది.

అధిక తాగుడు వద్దు.. ఆరోగ్యమే ముద్దు..
స్థానిక సమరంలో మద్యం పంపిణీలో అడ్డుకట్ట పడేనా..
మద్యంకు బానిసై యువత చిన్నాబిన్నం..

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గంలోని వైన్ షాపుల నిర్వాణ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన సూచనలు మూనాళ్ల ముచ్చటగానే మిగిలింది. మొదటి నుంచి మునుగోడులో మద్యం పాపుల నిర్వాహణ యావత్ తెలంగాణ రాష్ట్రంలో మద్యం పాలసీ ఒకలా ఉంటే మునుగోడులో మాత్రం తాను చెప్పిన విధంగానే మద్యం షాపుల యజమానులు నడుచుకోవాలని హుకూం జారీ చేశారు. అనుకున్నట్లుగానే మద్యం టెండర్లు దక్కించుకున్న యజమానులు స్థానిక ఎమ్మెల్యేను కలిసి తాము చెప్పిన విధంగానే నడుచుకుంటామని, ఊరి బయటే షాపుల నిర్వాహణ చేపడతామని, మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతే షాపుల ప్రారంభించి ఆరు గంటల సిట్టింగ్ రూములకు అనుమతి ఇస్తామని కొత్తగా టెండర్లు దక్కించుకున్న యజమానులు హామీ ఇచ్చారు. కానీ రోజులు గడుస్తున్న కొద్ది ఎమ్మెల్యే ఆంక్షలను తుంగలో తొక్కి మద్యం షాపుల నిర్వాహకులు మునుగోడులో సైతం రాష్ట్రంలో ఉన్న మద్యం పాలసీనే అమలు చేస్తున్నారు.

### నిషేదం సరే.. నియంత్రణ ఏది..

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో బెల్టు షాపులను నిషేధించాలని, నిషేధించిన గ్రామాలకు తాను వ్యక్తిగతంగా పారితోషకాలను అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పదే పదే చెబుతూ వచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన సూచనకు ప్రజలు, మేధావుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. మద్యం నిషేదంతో గ్రామాలు, మద్యంకు బానిసలైన కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని భావించారు. కానీ అందుకు భిన్నంగా గ్రామాల్లో బెల్టు షాపుల నియంత్రణను అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు విఫలం చెందారని ప్రజల నుంచి బలమైన ఆరోపణలు లేకపోలేదు. తిరిగి గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని, ఆమ్యామ్యాలకు పాల్పడుతున్న ఎక్సైజ్ అధికారులు ఎమ్మెల్యే మాటలను పెడ చెవిన పెట్టి బెల్ట షాపుల నిర్వాహకులకు కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.

### స్థానిక సమరంలోనైనా మద్యంకు అడ్డుకట్ట పడేనా..

అధిక తాగుడు వద్దు.. ఆరోగ్యమే ముద్దు.. అనే నినాదంతో స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి గ్రామాల్లో బెల్టుషాపులను నిషేదించాలని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని మేధావి వర్గాలతో పాటు యువత పేర్కొంటుంది. కాగా గతంలో జరిగిన ఎన్నికల సమయాల్లో యువత మద్యంకు బానిసలై ఎన్నికల అనంతరం మద్యం కోసం తప్పుడు మార్గాలను అన్వేశించి ఆ కుటుంబాలు చిన్నబిన్నం కావడంతో పాటు మద్యంకు బానిసలై మద్యం తీసుకునేందుకు డబ్బులు లేక, ఉపాధి లభించక తల్లి దండ్రులను వేదింపులకు గురి చేసి దొంగతనాలకు పాల్పడుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇకనైనా ఈ దఫా జరుగుతున్న స్థానిక సమరంలో అభ్యర్థులు మద్యం, డబ్బులు పంపిణీ చేయకుండా ఎమ్మెల్యే చొరవ చూపాలని మేధావి వర్గాలు కోరుతున్నారు.

ఎక్సైజ్ అధికారుల కన్ను సన్నల్లోనే గ్రామాల్లో అనధికార బెట్టు షాపులు..

గ్రామీణ ప్రాంత ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నా బిన్నం చేస్తున్న మద్యం, అధిక తాడుగుకు అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతో బెట్టు షాపుల నియంత్రణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలో నియంత్రణకు సంకల్పంచారు. సంకల్పం మంచిదే అయినప్పటికీ అందుకు భిన్నంగా ఎక్సైజ్ అధికారులు తూట్లు పొడుస్తున్నారు. మద్యం షాపుల నిర్వాహకులు ఇస్తున్న అమ్యామ్యాలకు పాల్పడుతూ వారి కను సన్నల్లోనే గ్రామాల్లో అనధికారిక బెట్టు షాపులను ఏర్పాటు చేయించి దొడ్డి దారిన మద్యంను సరఫరా చేయిస్తున్నారు. నామ మాత్రంగా గ్రామాల్లో తనికీ చేస్తూ మాముళ్లు ఇవ్వని ఇతరులపై కేసులు నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. మద్యం షాపుల నుంచి కాటన్ల కొద్ది మద్యంను బయటికి పంపించకుండా అరికడితే చాలు గ్రామాల్లో మద్యం లేకుండా చేయవచ్చుని, ఆ పని చేయకుండా ఎక్సైజ్ అధికారులు మద్యం షాపు నిర్వాహకులకు సహకరిస్తూ అనధికారికంగా గ్రామాల్లో వైన్స్ షాపులను తలపించేలా బెల్టు షాపుల నిర్వాహణ జరుగడం గమనార్హం.

## అర్వపల్లి లో తొలి విజయం

బీజేపీ 8వ వార్డు నుంచి లింగంపల్లి యశోద విజయం



జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 12 (ప్రభాత వార్త):

అర్వపల్లి గ్రామంలో గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొదటిసారిగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున 8వ వార్డు మెంబర్ నుంచి బీజేపీ మండల నాయకుడు లింగంపల్లి సైదులు తల్లి లింగంపల్లి యశోద పోటీ చేసి ఘనవిజయం సాధించారు. గ్రామస్థుల ఆశీర్వాదంతో వచ్చిన ఈ విజయాన్ని సైదులు ప్రజలకు అంకితమిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సైదులు, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఇతర కీలక నాయకులు, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ జిన్నే అశ్విన్ ముదిరాజ్ కు వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత యశోద బిజెపి రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి విజయాన్ని పంచుకున్నారు. గ్రామస్థులు ఇచ్చిన మద్దతుతో పార్టీ బలం పెరుగుతోందని ఇద్దరూ సంతోషం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

సోలార్ ద్వారి విద్యుత్ ఉత్పత్తి పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని పర్యావరణ ఇంజనీర్ పిసిబి రీజినల్ ఆఫీసర్ ఎం.వెంకన్న అన్నారు. దివీస్‌లో సూర్యరశ్మి ద్వారా విద్యుత్ తయారు చేసే 680 కెవి. సోలార్ పవర్ ప్లాంట్‌ను ఆయన దివీస్ జనరల్ మేనేజర్ పి.సుధాకర్‌రావుతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను మరింత ఏర్పాటు చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ డిజిఎం కె.సురేష్, ఎజిఎంలు బి.శ్రీనివాస్‌రావు, రాఘవేంద్ర తదితరులున్నారు.

# ముగిసిన రెండో విడత ప్రచారం

**గెలుపే లక్ష్యంగా వ్యూహాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరిన పోలింగ్ సామాగ్రి**

**నేడు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది**

**71 గ్రామపంచాయతీలు ,10 63 వార్డు స్థానాలు ఏకగ్రీవం**

**ఉమ్మడి జిల్లాలో 544 జీపీల్లో, 4398వార్డులకు రేపే పోలింగ్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

రెండో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రంతో ముగియడంతో గ్రామీణ వాతావరణం ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారింది. చివరి క్షణం వరకు 'గెలుపు' కోసం వేడి పుట్టించిన అభ్యర్థుల ప్రచార బృందాలు, పంచాయతి కార్మికులు, పార్టీల కార్యకర్తలు శ్వాస తీసుకునే నిమిషం లేకుండా ఇళ్లకొచ్చారు.

### గెలుపే లక్ష యంగా రాత్రి వరకూ వ్యూహాలు..

.ప్రచారం ముగిసిన తర్వాత కూడా అనేక గ్రామాల్లో అభ్యర్థులు తమ కీలక నాయకులతో రహస్య వ్యూహ సమావేశాలు నిర్వహించారు.ఎవరెక్కడ బలహీనత చూపించవచ్చో,ఏ వర్గం ఓట్లు సమీకరించవచ్చో,ప్రభావిత ప్రాంతాల్లో ఎలా ఫాలోఅప్ చేయాలో జోరుగా మంతనాలు సాగుతున్నాయిఎన్నికల నిబంధనల ప్రకారం బహిరంగ ప్రచారం నిలిచిపోయినప్పటికీ ఇళ్లకు వెళ్లి నిశ్శబ్దంగా మాట్లాడే "డోర్–టు–డోర్ షాడో క్యాంపెయిన్" కొన్నిచోట్ల కనిపించినట్లు సమాచారం.

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరిన పోలింగ్ సామాగ్రి.

..జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి చేర వేసే పనిలోఅధికారులు నిమగ్నం అయ్యారు.బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పేపర్లు,ముద్రలు, ట్యాగ్లుసీల్స్, రిజిస్టర్లు,పూర్తి భద్రతతో ప్రత్యేక వాహనాల్లో నేడు గ్రామాలకు చేరనున్నాయి.కొన్ని సున్నిత కేంద్రాల్లో అదనపు ఫోర్స్ తో ఎస్కార్ట్ వాహనాలు కూడా ఏర్పాటు చేసారు.

### నేడు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది తరలింపు.

..ఈ ఉదయం నుంచే మండల కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది తమ తమ స్టేషన్లకు బయలుదేరారు.ఎన్నికల నిర్వాహణలో జిపి ఎస్ ట్రాకింగ్ వాహనాలు, వెబ్కాస్టింగ్ పరికరాలు ఉపయోగించనున్నారు.

### 71 గ్రామపంచాయతీలు, 1,063 వార్డులు ఏకగ్రీవం.

..ఈ విడతలో ఏకగ్రీవాల సంఖ్య గణనీయంగా పెరిగింది.71 గ్రామపంచాయతీలు,1,063 వార్డులు ఏకగ్రీవంగా ప్రకటించబడటం స్థానిక రాజకీయాలపై అనేక చర్చలకు దారితీస్తోంది.కొన్ని గ్రామాల్లో సేవా సంఘాలు, కొన్నింటిలో స్థానిక ప్రభావశీలుల సమన్వయం, మరికొన్నింటిలో రాజకీయ ఒత్తిళ్ల ఏకగ్రీవాలకు కారణమని గ్రామస్థులు చెబుతున్నారు.

### ఉమ్మడి జిల్లాలో భారీ ఓటింగ్కు సిద్ధం..

.ఉమ్మడి జిల్లాలో ఉన్న మొత్తం 544 గ్రామపంచాయతీలు, 4,398 వార్డు స్థానాలకు రేపు పోలింగ్ జరగనుంది. ఇదిలా ఉంటే ఉమ్మడి జిల్లాలో 71 గ్రామపంచాయతీలో 1063 పాట్లు ఏకగ్రీవం అయ్యాయి . కాగా సూర్యాపేట జిల్లాలో 1081 గ్రామపంచాయతీలు ఉంటే అందులో 23 గ్రామ పంచాయతీలు ఏకేగ్రం కాగా 13 28 వార్డుల్లో 256 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 1372 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నల్గొండ జిల్లాలో 282 గ్రామ పంచాయతీల కుగాను 38 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా 2418 వార్డు స్థానాలకుగాను 553 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 1865 వార్డు స్థానాలకు రేపు పోలింగ్ జరగనుంది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 150 గ్రామపంచాయతీ స్థానాలకుగాను 10 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 140 సర్పంచ్ స్థానాలకు, 1332 వార్డు స్థానాలకు గాను 170 స్థానాలు ఏకగ్రీవంగా మిగిలిన 1161 వార్డు స్థానాలకు రేపు పోలింగ్ జరగనుంది .ఎన్నికల అధికారులు ఇప్పటికే సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు,అదనపు బలగాల నియామకం,సీసీ కెమెరా పర్యవేక్షణ,వెబ్కాస్టింగ్,ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటుచేశారు

### గ్రామాల్లో నిశ్శబ్దం.

.ప్రచారం ఆగడంతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొన్నప్పటికీ, ఓటర్లలో మాత్రం ఆసక్తి పెరిగింది.ఇటీవల ముగిసిన తొలి విడతలో పోలింగ్ శాతం అధికంగా నమోదైంది. అదే రీతిగా రెండో విడతలో కూడా 85 శాతం పైగా పోలింగ్ నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళా ఓటర్లు, యువ ఓటర్లు ఎక్కువగా పాల్గొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. .

# డ్రైనేజీలో బ్యాలెట్ పత్రాలు లభ్యం

**రిగ్గింగ్ జరిగిందని బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ**







**చిట్యాల రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**నల్గొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ పంచాయతీలో ఎన్నికల అనంతరం ఉద్రిక్తత నెలకొంది. సర్పంచి ఎన్నికలకు ఉపయోగించిన బ్యాలెట్ పత్రాలు డ్రైనేజీ కాలువలో పడి ఉండటం స్థానికంగా రాజకీయ వేడి పులుముకుంది. కేవలం బీఆర్ఎస్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేసిన బ్యాలెట్ పత్రాలు మాత్రమే డ్రైనేజీలో అభ్యమవడంతో రిగ్గింగు జరిగినట్లు ఓటమి పాలైన అభ్యర్థి రుద్రారపు భిక్షపతి ఆరోపించారు. గ్రామంలో తనకు ప్రజల మద్దతు ఎక్కువగా ఉందని అతడు ఓడిపోతానని ముందే తెలుసుకుని ఈ రిగ్గింగు చర్యలకు పాల్పడినట్లు, ఈ తతంగానికి ఎన్నికల సిబ్బంది. కూడా పూర్తిగా సహకరించారని ఆరోపించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ సవ్యంగానే జరిగినప్పటికీ 1 నుంచి 2గంటల మధ్యలో భోజనం సమయంలో ఎన్నికల అధికారులు ఏజెంట్లు అందరినీ బయటకు పంపి బ్యాలెట్ బాక్సులను తెరిచి తమ కత్తెర గుర్తుకు సంబంధించిన ఓట్లు తీసివేసి, గెలిచిన అభ్యర్థి ఉంగరం గుర్తుపై ఓట్లు వేసినట్లు ఆరోపించారు. సుమారు 300లకు పైగా బ్యాలెట్ పేపర్లు తమకు లభించినట్లు పేర్కొన్నారు. దీనిపై తాము జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, ఎన్నిక రద్దు చేసి తిరిగి రీపోలింగ్ నిర్వహించేంత వరకు పోరాడతామన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలి: మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి అధికారం చేతిలో ఉంది కదా అని అప్రజాస్వామికంగా గెలిచేందుకు ప్రయత్నించిన అధికార పార్టీ నాయకులపై, అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి నాయకులంతా చిన్నకాపర్తి గ్రామానికి చేరుకుని బ్యాలెట్ పేపర్లు లభించిన స్థలంలో బైటాయించారు. చిన్నకాపర్తితో పాటుగా జిల్లాలో జరిగిన అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఇదే పరిస్థితి ఉందని, అందుకు ఎన్నికల అధికారులు, పోలీసులు పూర్తిగా సహకరిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం జరగకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. అక్కడకు వచ్చిన ఆర్డీవో ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ దీనిపై పూర్తి విచారణ జరిపి భాద్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, ఇంచార్జి తహసీల్దార్ విజయ తదితరులు ఉన్నారు. స్టేజ్ 2 ఆర్వో విజయ్ కుమార్ ను సస్పెండ్ చేసిన కలెక్టర్ చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పోలైన బ్యాలెట్ పత్రాలు బయటికి వచ్చిన ఘటనలో స్టేజ్ 2 ఆర్వో విజయ్ కుమార్ ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలైన బ్యాలెట్ పేపర్లను బయటకు తీసుకువచ్చిన పేరు తెలియని వ్యక్తిపై 233 సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

## మిర్యాలగూడ వార్త



### బిజెపి అభ్యర్థిని గెలిపించండి నిడమనూరు

ప్రభాతవార్త డిసెంబర్12



మండల కేంద్రంలోని బిజెపి బలపరిచిన కన్నబోయిన సరస్వతి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగ వర్షిత్ అన్నారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన తెలిపారు. విద్యావేత్త అయిన మహిళను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు అధ్యక్షురాలు పెందుటి శిరీష, కన్నెబోయిన సరస్వతి, చిలువేరు రామలింగం, కోటేష్, ఎడ్ల బండి రమేష్, కోటేశ్వరి, శృతి తదితరులు పాల్గొన్నారు.

## పనుల పర్యవేక్షణ సులభతరం చేసే దిశగా ప్రత్యేక పోర్టల్

### –జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**




జిల్లాలో ఇంజినీరింగ్ పనుల పర్యవేక్షణను మరింత సులభతరం చేసి పారదర్శకతను పెంచే దిశగా ప్రత్యేక పోర్టల్ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్అండ్బి, జాతీయ రహదారులు, పంచాయతి రాజ్, ఆర్డబ్ల్యుఎస్ తదితర శాఖలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇంజినీరింగ్ శాఖలకు ఏ పథకం కింద ఎంత నిధులు కేటాయించబడ్డాయి, ఏ పనులు చేపట్టారు, వాటి పురోగతి ఎంత, పూర్తి చేయాల్సిన గడువు, ప్రారంభం కాని పనులు, కాంట్రాక్టర్ల సమస్యలు, స్థల సంబంధిత ఇబ్బందులు వంటి అన్ని అంశాలను ఒకే వేదికలో సమగ్రంగా పొందుపరుస్తూ పోర్టల్ రూపొందించామని తెలిపారు. పోర్టల్ను పరిశీలించి ఈఈలు మూడు రోజుల్లో ఫీడ్బ్యాక్ ఇవ్వాలని, ఇచ్చిన సూచనల ఆధారంగా పోర్టల్కు తుదిరూపం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ పోర్టల్ వల్ల పనుల యొక్క పర్యవేక్షణ సులభతరం అవుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంజినీరింగ్ శాఖకు ప్రత్యేక ఐడీ కేటాయించి పోర్టల్లో లాగిన్ అయ్యే సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ అధికారుల సలహాలు, సూచనల ఆధారంగా పోర్టల్ను మెరుగుపరిచి తుది వెర్షన్ విడుదల చేస్తామని, అనంతరం అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన పనుల వివరాలు, కేటాయించిన నిధులు, పురోగతి వంటి వివరాలను పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి ్ర, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్, తిరుపతి రావు, ఆర్అండ్బి ఈఈ రమేష్ , పంచాయతి రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్వేతా, జాతీయ రహదారుల డీఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘ నియమనిబంధ నలనుఖచ్చితంగా పాటించాలి.





...శమేళ్ళచెరువుడిసెంబర్12 ప్రభాతవా ర్త

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో గల శ్రీకస్తూరి వేంకటేశ్వర ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికల అభ్యర్థుల అవగాహనసదస్సులో జిల్లా యస్.పి. కొత్తపల్లి నర్సింహా మాట్లాడుతూ అభ్యర్థులంతా ఎన్నికల సంఘ నియమ నిబంధనలను నియమావళిని ఖచ్చితంగా పాటించాలని ఎన్నికలు ప్రశాంతముగా, శాంతియుతంగా జరగలాని అన్నారు. ప్రచారకార్యక్రమాలలో సోదరభావముతో గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి సహానం, సంయమనం, క్రమశిక్షణతో ప్రచారము చేసుకోవాలని కోరారు. ఓటర్లకు డబ్బులు, మధ్యము, బహుమతులు పంపిణీచేసినవారిపై, ఓటర్లపై వత్తిడి తెచ్చినవారిపై, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతిష్ట దెబ్బతీసేవిధంగా పోస్టులు పెట్టిన వారిపై, తప్పుడు ప్రచారాలు చేసినవారిపై, ఓటమి చెందిన వారిని రెచ్చగొట్టేవిధంగా ప్రవర్తించినవారిపై, పోలింగ్ కేంద్రాలలో, పోలింగ్ కేంద్రాల సమీపాన ప్రచారము చేసినవారిపై, చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించినవారిపై చట్టపరమైన కఠిన చర్యలుంటాయని అన్నారు. ఈ సదస్సులో డి.యస్.పి. శ్రీనివాసరెడ్డి, సి.ఐ. ప్రతాపలింగం, యస్.ఐ. పరమేశ్, తహశీల్దార్ నూకల రాజేందరరెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజాఆజ్గర్ఆలీ, అన్ని గ్రామ పంచాయితీల సర్పంచ్ అభ్యర్థులు, వార్డుసభ్యుల అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు సేవలు మరువలేనివి



గరిడేపల్లి,డిసెంబర్ 12, ప్రభాతవార్త .:

గరిడేపల్లి మండల పరిధిలోనీ సర్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కన్నెగుండ్ల ఆంజనేయులు సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సాముల వెంకట్ రెడ్డి అన్నారు.మండలంలోని సర్వారం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వారం బస్ స్టాండ్ సెంటర్లో ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కన్నె గుండ్ల ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను కొనియాడారు. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్న మహానీయుడని గుర్తు చేసుకున్నారు.ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని కోరారు. పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ అభ్యర్థి మైల కళావతి సీతయ్య,మాజీ ఉప సర్పంచ్ సోమిరెడ్డి రామిరెడ్డి,శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ బారెడ్డిశ్రీనివాస్ రెడ్డి,సాముల కోటిరెడ్డి,దొంత గాని మట్టపల్లి,పెండెం కోటేశ్వరరావు,కర్నాటి సత్యనారాయణ రెడ్డి,రాములు, అంజయ్య,గోపయ్య, భీమపంగు శ్రీనివాసు పాల్గొన్నారు.

## ఆలేరు మండలంలో ఉప సర్పంచులు వీరే...

ఆలేరు, డిసెంబర్ 12,ప్రభాతవార్త

ఆలేరు మండలంలో ఉప సర్పంచ్ లను శుక్రవారం ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, ప్రకటించారు.16 గ్రామపంచాయతీ లలో ఉప సర్పంచ్ లు వివరాలు ఇలా ఉన్నాయి.భైరం నగర్ గవ్వల ప్రభాకర్,గొలనుకొండ బక్కి యాదగిరి,గుండ్ల గూడెం కేతావత్ సాయి నాయక్,కొలనుపాక గొట్టం విజేందర్ రెడ్డి,కొల్లూరు గాజుల దశరథ,మందనపల్లి పద్మ శ్రీ శశిరేఖ,మంతపురి దంతురి స్వామి,పటేల్ గూడెం బొమ్మకంటి బయ్యాన,రాఘవాపురం మద్దెల నరేష్,సాయి గూడెం బయ్యా జ్ఞానేధర్,శారజీపేట దూడల శ్రీధర్,శర్బన పురం మోనిక సైదాపురం,టంగుటూరు బూపెలి అక్షయ,తూర్పుగూడెం గంగరపు బాలస్థాన్వ్,శ్రీనివాస పురం గ్రామం లో ఎవరు ముందుకు రాకపోవడంతో ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది.

## 16 నుండి శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాసోత్సవాలు...

నేరేడుచర్ల డిసెంబర్ 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 16 నుండి ధనుర్మాస ఉత్సవాలను అత్యంత వైభవంగా సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీశుక్రవారం తెలిపారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలోఈనెల 16 నుండి జనవరి 12 వరకు ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ప్రతినిత్యం ఉదయం5 గంటలకు ధనుర్మాస పూజలతో పాటు తిరుప్పావై పఠణం, శ్రీ హను మత్ సుదర్శన నరసింహ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ యజ్ఞంలో కుటుంబ యజమాని జన్మ నక్షత్రం కానీ నామ నక్షత్రం రోజున పాల్గొనవచ్చని సూచించారు, ఈనెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనము, జనవరి 2న శుక్రవారం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు, జనవరి 11న కుడారై పాయసం నివేదన, జనవరి 14న శ్రీ గోదా రంఘనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కోదండ రాముడి, గోదారంఘ నాయకల కృపకు పాత్రులు కాగలరని కోరారు

## ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు



మేళ్ళచెరువు డిసెంబర్12 ప్రభాతవా ర్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయములో శ్రీగోదాభూనీళా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయములో శ్రీనగరాకాలనీలోగల శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కళ్యాణవేంకటేశ్వరస్వామి, ప్రియానగర్లో గల శ్రీకోదండరామస్వామి ఆలయాలలో శుక్రవారం సంధర్భముగా అమ్మవార్లకు సామూహిక సమస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనాకార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో కాలబైరవీ అష్టమి సంధర్భముగా అర్చనలు, ఆరాధనలు, అభిషేకములు, హారతులు, వివిధ పూజాకార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగేళ్ళ శంభిరెడ్డి, శాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుం జయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, సుధర్శనం ప్రాసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరు



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

ప్రజా కార్మిక సమస్యలపై, దోపిడీపై సిపిఐ పార్టీ పోరాడుతుందని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు, ఆవిర్భావ వేడుకల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పెట్టుబడిదారీ బడా భూస్వాము ల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ పార్టీ మొదటినుంచి పోరా టంలో ముందుందని కార్మిక కర్షక పేద వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపిం చి శత వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26న సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంద ర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా 3 లక్షల మందితో భారీ బహిరంగ సభ నూతన సంవత్సరం జనవరి 18న ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవర, మామిడి వెంక య్య, సోమగాని కృష్ణ జడ వెంకన్న, జక్కుల రమేష్, ఎల్లావుల రమేష్, చక్రాల స్టాలిన్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు




## నియమావళి ప్రకారం ఎన్నికల నిర్వహించాలి

నేరేడుచర్ల డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను నియమాలను పాటిస్తూ ఎన్నికలు నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్లు ఎల్ శ్రీనివాస్, కే సైదులు, ఆర్ శ్రీనివాసులు సూచించారు, శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ సోమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలోస్టేజి 2 ఆఫీసర్ ల కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో పలు సూచనలు ఇచ్చారు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే పోలింగ్ లో అభ్యర్థుల తరఫున పోలింగ్ ఏజెంట్లుగా ఉండే వారికి ఎన్నికల నిబంధనలు తెలియజేసి సక్రమంగా ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు, 144 వ సెక్షన్ అమలులో ఉంటున్నందున పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ప్రజలు ఉండేలా చూసుకోవాలన్నారు, మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ చేపట్టి ఫలితాలు అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలన్నారు స్టేజ్ టు ఆఫీసర్ల విధులు పోలింగ్ కేంద్రం లో విధులు ,కౌంటింగ్ ఏజెంట్ నియామకం సర్పంచ్ వార్డ్ కౌంటింగ్ నిర్వహణఉపసర్పంచ్ ఎన్ని కపఏ ఫామ్స్ ఎలా నింపాలో వివరించారుఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నాగరాజు వివిధ గ్రామాలకు కేటాయించి నస్టేజ్ 2 ఆఫీసర్ లు పాల్గొన్నారు

## గర్భిణీలు పోషక ఆహారాన్ని తీసుకోవాలి



నేరేడుచర్ల డిసెంబర్ 12 ప్రభాతవార్త

గర్భిణీలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజార్ఎం రాజ్యలక్ష్మి అన్నారు శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం అంగన్ వాడికేంద్రంలో 5 గురు గర్భిణీలకు నిర్వహించిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ అని తెలిసిన వెంటనే రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తగినంత నిద్ర, వ్యాయామం సరైన సమయంలో టీకాలు తీసుకోవడం మానసిక ప్రశాంతత తో ఉండాలని అప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని పేర్కొన్నారు .అంగన్ వాడికేంద్రంలో ఆరోగ్య లక్ష్మికి ప్రతిరోజు హాజరు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో అంగన్ వాడిటీచర్లు చింతమల్ల ప్రీతి , పట్టేటి అన్నమ్మ, ఆశా కార్యకర్త విజయ రాణి అంగన్ వాడికేంద్రం పరిధిలోని తల్లులు పాల్గొన్నారు

## పారిశుధ్యకార్మికులకు చలి టోపీల పంపిణీ

నేరేడుచర్ల డిసెంబర్ 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు 40 మందికి చలి నుంచి ఊరట కలిపించడానికి రాపోల్ నవీన్ కుమార్ చలి టోపి లో ను అందజేశారు ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ వారికి ఎండా, వాన, చలి, పండుగ పబ్బం అనే తేడా ఉండదు అప్పగించిన బాధ్యతలను ఓ యజ్ఞంలా చేయడమే పరిశుద్ధ కార్మికులకు తెలిసిన విద్య అని అన్నారు. పట్టణం లో పరిశుభ్రతలో తెల్లని మల్లెల వలే మెరిపించడమే వారి నిరంతర తపన నిరంతరం సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న 40 మంది పారిశుధ్య కార్మికుల పట్ల మానవీయంగా స్పందించింది ఎముకలు కొరికే చలినుంచి కాపాడుకోవడానికి చలి టోపిలు అందించి నట్లు తెలిపారు పారిశుధ్యకార్మికులుతెల్లవారుజామునే రహదారుల వెంట చెత్తను శుభ్రం చేసే వారి పని ఎవరికి పెద్దగా కనిపించకపోవచ్చు కానీ ఒకపూట పట్టణం లో పారిశుధ్య సేవలు నిలిస్తే మాత్రం పరిస్థితి కడు దుర్భరం మరీ ముఖ్యంగా కరోనా విలయతాండవం చేసిన సమయంలో సఫాయి కార్మికుల సేవలు చిరస్మరణీయం,ఈ కార్యక్రమం లో కర్రీ సతీష్ రెడ్డి షేక్ హుస్సేన్ జింకల భాస్కర్ పల్లెపంగ నాగరాజు నాగ చారీ ఇంజమూరి శ్రీనివాస్ షేక్ అన్వర్ రావుల స్వరూప్ రావ్ విజయ్ శనిటరీ బాద్యులు షేక్ జానీ మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

# నూతన సర్పంచ్ గా ఎన్నికైన స్వప్నను అభినందించిన ఎమ్మెల్సీ సత్యం.



యాదగిరిగుట్ట, డిసెంబర్ 12,ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండల పర్యటనలో భాగంగా నూతనంగా ఎన్నికైన మల్లిగూడెం సర్పంచ్ స్వప్నను అభినందించి మాట్లాడిన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. విద్యావంతురాలు అయిన సర్పంచ్ గా చిన్న వయసులో గెలవడం సంతోషమని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని, మీ గ్రామ అభివృద్ధికి నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అదేవిధంగా చిన్న కందుకూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ కాటం శ్రీకాంత్ తో సహ మరో వార్డు సభ్యులను కూడా అభినందించారు. ఎమ్మెల్సీ సిపిఐ మండల కార్యదర్శి కలిపెల్లి మహేందర్ మాతృమూర్తి ఇటీవల కాలంలో మరణించినందున వారి యొక్క కుటుంబాన్ని ఎమ్మెల్సీ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు శ్రీధర్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు పేరబోయిన పెంటయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి పేరబోయిన బంగారు, రాయగిరి బాలకృష్ణ, బోధ స్వామి, సుబ్బురి నర్సయ్య, నమిల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న 11వ వార్డు సభ్యులు శివారెడ్డి



మోటకొండూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా 11వ వార్డు సభ్యులుగా ఎదుళ్ల శివారెడ్డి పోటీ చేస్తున్న సందర్భంగా నాయకులు, రెడ్డి సంఘం నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం 11వ వార్డులో భారీ ఎత్తున ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తమకు కేటాయించిన బీరువా గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. తన వంతు ఆర్థిక సేవలు అందించి 11వ వార్డు అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా కృషి చేస్తానని ప్రజల మద్దతుతో వార్డు ను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని శివారెడ్డి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు అనంతుల తిరుమల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చంద్రారెడ్డి,బాసిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, మహేష్ రెడ్డి, మొగిలిపాక కిరణ్, విట్టల్ రెడ్డి,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు హన్మంత రెడ్డి మృతి

రాజాపేట డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు హనుమంత రెడ్డి (83) శుక్రవారం మృతి చెందారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గురువారం పాముకుంట గ్రామంలో ఓటేసిన హనుమంత రెడ్డి శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా అస్వస్థకు గురికాగా మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాదు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. రాజాపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోనే 16 సంవత్సరాల కాలం పాటు విద్యాబోధన చేసిన ఆయన అనేక మందిని క్రమశిక్షణ మార్గంలో నేర్పి మార్గదర్శకుడయ్యారు. విద్యా దానం చేసిన హనుమంత రెడ్డి సేవలను శిష్యులు గుర్తుచేసి మృతి పట్ల మరి కంటనీరు పెట్టుకున్నారు. హనుమంత రెడ్డి మృతి పట్ల రిటైర్డ్ హెచ్ఎం రాపోలు రామచంద్రారెడ్డి, మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, బీర్ల సుదర్శన్ తదితరులు సంతాపం తెలిపారు

# ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన పద్మశాలీ కులస్తులకు సన్మానం.



రాజాపేట, డిసెంబర్ 12 ప్రభాతవా

రాజాపేట లోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలీ కులస్తుల ప్రజాప్రతినిధులను సత్కరించి అభినందించారు. అధ్యక్షులు చిన్నం వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యవర్గం సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగారం గ్రామ సర్పంచిగా ఎన్నికైన కొండ ప్రమీల పండరి, రాజాపేట వార్డు సభ్యులుగా ఎన్నికైన ఆడేపు గణేష్ బీరు రమ సురేష్ బొద్దుల చక్రపాణి పొట్ట చంద్రశేఖర్ లను చేనేత శాలువాలతో, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. పద్మశాలీ కులస్తుల ఐక్యతతోనే సాధ్యమైందని పలువురు అన్నారు. రాజాపేట లో అధ్యక్షులు చిన్నం వెంకటరమణ ఆధ్వర్యంలో సమిష్టి కృషితో పద్మశాలి కులస్తుల ఇద్దరు వార్డు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# మళ్లీ సర్పంచులుగా ముగ్గురు ఎన్నిక

రాజాపేట డిసెంబర్ 12 ప్రభాతవా







రాజాపేట మండలంలో మూడు గ్రామపంచాయతీలలో మళ్లీ సర్పంచు లుగా ప్రజల చేత ఎన్నుకోబడ్డారు. కాగా గతంలో భార్యల స్థానంలో భర్తలు ప్రస్తుతం భర్త స్థానంలో భార్య సర్పంచిగా ఎన్నుకోబడింది. రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో ప్రజా క్షేత్రంలో అభిమానం ఉన్న సదరు ముగ్గురికి ప్రజల పట్టాం కట్టారు. బూర్గుపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా చింతల పరిమళ గతంలో కొనసాగగా ప్రస్తుత ఎన్నికల్లో ఆమె భర్త చింతల సంపత్ ఎన్నికయ్యారు. కొండ్రెడ్డి చెరువు గ్రామపంచాయతీ సర్పంచిగా ఇప్పటివరకు ఉప్పరి లావణ్య ఉండగా అదే స్థానంలో ప్రస్తుత ఎన్నికల్లో ఆమె భర్త ఉప్పరి నరేష్ గెలుపొందారు. కొత్త జాల గ్రామ సర్పంచిగా ఇంతకుముందు ఠాగూర్ ధర్మేందర్ సింగ్ బాధ్యతలు నిర్వర్తించగా ప్రస్తుత ఎన్నికల్లో ఆయన భార్య ఠాగూర్ లావణ్య ధర్మేందర్ సింగ్ ప్రజలచేత ఎన్నుకోబడ్డారు. రెండవసారి గ్రామ సర్పంచిగా ప్రజల చేత ఎన్నుకోవడం కష్టతరమైనప్పటికీ మూడు గ్రామాల్లో రెండవసారి కూడా సర్పంచ్ లుగా ప్రజల చేత ఎన్నుకోవడం చెప్పుకోదగిన విషయం.

# నాడు ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ నేడు సర్పంచి

రాజాపేట డిసెంబర్ 12 ప్రభాతవా



రాజాపేట మండలం పారుపల్లి గ్రామ సర్పంచిగా మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ ఎన్నికయ్యారు. గతంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కొనసాగగా 11వ తేదీన జరిగిన పారుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచి ఎన్నికల్లో మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ ఎన్నిక కాగా తన కోడలు గెలుపు కోసం బాధ్యతగా ఓటు వేసిన మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింలు గెలుపు తర్వాత అభినందించారు.

# దంత ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ఆలేరు, ప్రభాతవార్త 12,ప్రభాతవా

ఆలేరు పట్టణ లోని జె.ఎం.జె ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి అధ్యక్షతన గురువారం దంత ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో దంతాల పరిరక్షణ ప్రాముఖ్యతపై చైతన్యం కల్పించేందుకు డెంటల్ డాక్టర్ శిరీష ఈ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ. పిల్లలు చిన్న వయసులోనే పళ్ల సంరక్షణ అలవాటు చేసుకోవాలని, ఏ కారణాల వల్ల పళ్లు దెబ్బతింటాయో, దంత క్రిమి ఎలా ఏర్పడుతుందో, ప్రతిరోజూ ఉదయం రాత్రి బ్రష్ చేయడం ఎందుకు ముఖ్యమో వివరణాత్మకంగా చెప్పారు. ప్రొజెక్టర్ ద్వారా పళ్ళ దెబ్బతినడం వల్ల కలిగే సమస్యలు, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్పష్టంగా విద్యార్థులకు చూపించారు.తరువాత ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి మాట్లాడుతూ.విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకోవడం అత్యంత అవసరం. ముఖ్యంగా దంత ఆరోగ్యం భవిష్యత్తు శారీరక ఆరోగ్యానికి పునాది వంటిదని అన్నారు. పాఠశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అగ్నెస్, సిస్టర్ గీత, సిబ్బంది నసీం బాను, గంగదారి శ్రావణ్ కుమార్, అంకం రాము, భవాని, సుధా రాణి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# కన్నతల్లికి అక్కరకు వచ్చిన కుమారులు మెండు బ్రదర్స్ సేవలు

రాజాపేట, డిసెంబర్ 12 ప్రభాతవా



రాజాపేట మండలం బసంతాపురం చిన్న గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెండు రత్నమాల పెద్ద మెజారిటీతో గెలుపొందింది. కన్న కొడుకులు మెండు భాస్కర్ రెడ్డి, భగవాన్ రెడ్డి ల గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవ, సహాయ కార్యక్రమాలు తల్లి భారీ మెజారిటీతో గెలుపుకు కారణాలయ్యాయి. రత్న మాలకు 216 ఓట్లు రాగా ప్రత్యర్థి రాపాక రమకు 128 ఓట్లు వచ్చాయి. దీంతో 88 ఓట్ల మెజారిటీతో రత్నమాల విజయం సాధించింది.

# ఎల్లయ్యకు కాంగ్రెస్ పెట్టిన శాపం వరంగా మారింది.

రాజాపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త :



సర్పంచి ఎన్నికల్లో బొందుగుల గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలనుకున్న వయ్యావుల ఎల్లయ్యను అధిష్టానం దూరం కొట్టిన విషయం వరంగా మారి వయ్యావుల ఎల్లయ్యకు బొందుగుల సర్పంచ్ పదవి దక్కింది. సర్పంచ్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తరపున బొంతుగుల గ్రామపంచాయతీ సర్పంచి బరిలో బాల్ల శ్రీకాంత్ వయ్యావుల ఎల్లయ్యలు పోటీ పడగా అధిష్టానం బాల్ల శ్రీకాంత్ కు అవకాశం ఇచ్చింది. తాను గెలిచి కాంగ్రెస్ పార్టీ గౌరవం కాపాడుతానని తాను చేసిన సేవలు, ప్రజా సహాయ కార్యక్రమాలు సర్పంచిగా గెలిపిస్తాయని వయ్యావుల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ పెద్దల వద్ద పెట్టుకున్న మొర ఫలించలేదు. దీంతో బంధువుల ప్రజల సూచన కోరిక మేరకు టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసి 20020 ఓట్ల మెజారిటీతో ఎల్లయ్య గెలుపొందాడు. సుమారు 25 సంవత్సరాల నుండి ప్రజాసేవలో కొనసాగుతున్న ఎల్లయ్య గతంలో వార్డు సభ్యునిగా గెలిచి గుడి వద్ద ఇతర చోట్ల సిసి రోడ్లు ఏర్పాటు చేయించారు. ఏ పదవి లేకున్నప్పటికీ అంగన్వాడి భవనం, వాటర్ ట్యాంకు నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు చేయడంతో ప్రజలు ఆయనకు అభినందనలు కృతజ్ఞతలు చెప్పారు. బొందుగుల పాల సొసైటీ చైర్మన్గా కొనసాగుతున్న ఆయన పాడి రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ అవసరమైన ప్రోత్సాహక బహుమతులను ఎల్లయ్య రైతులకు అందజేశారు. పార్టీని గ్రామంలో గౌరవంగా నిలబెట్టేందుకు సర్పంచి పదవికి పోటీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరగా తనకు అవమానం జరిగిందని ఎల్లయ్య చెప్పారు. పార్టీ తరపున పోటీ చేసే అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిచేందుకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు అభిమానులు తనపై చూపిన ఆదరణ మరువ లేనిదన్నారు. తనను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో బొందుగుల గ్రామంలో ఉండబోదని ఎల్లయ్య శపథం చేశారు. రాబోయే ఎంపిటిసి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించే బాధ్యత టిఆర్ఎస్ నాయకులతోపాటు తాను కూడా భుజాలపై వేసుకొని ఉన్నట్లు ఎల్లయ్య చెప్పారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తామని హామీ ఇచ్చారు.




## తిరుమలగిరి మండలంలోని ఉప సర్పంచ్లు వీరే

**తిరుమలగిరి డిసెంబర్ 12 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో గురువారం జరిగిన ఎన్నికలలో గెలుపొందిన వార్డు మిమ్మలనుండి మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులుగా శుక్రవారం నాడు కొన్నిచోట్ల ఏకగ్రీవంగా కొన్నిచోట్ల ఎన్నికతో నిర్వహించారు బండ్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ గా కోక ప్రభాకర్ చింతలకుంట తండా ఉపసర్పంచిగా సోడా ప్రవీణ్ జలాల్పురం ఉపసర్పంచిగా కొమ్ము సోమయ్య కన్నా రెడ్డి కుంట తండా ఉపసర్పంచ్ గా భూక్య నరేష్ కోకా నాయక్ తండ ఉపసర్పంచ్ గా గుగులోతు సుధాకర్ కోటియా నాయక్ తండ ఉపసర్పంచిగా ధరావత్ కిషన్ మామిడాల ఉపసర్పంచిగా వత్తే స్వరూప మరి కుంట తండా ఉపసర్పంచిగా బానోత్ సంధ్య మొండి చింత తండా ఉపసర్పంచిగా శిరీష రాఘవాపురం ఉపసర్పంచ్ గా జి మంజుల రాజా నాయక్ తండ ఉప సర్పంచ్ గా



మాలోతు మోహన్ సిద్ధి సముద్రం తండా ఉపసర్పంచిగా ధరావత్ బాలు తాటిపాముల ఉప సర్పంచ్ గా బోనాసి ఎల్లమ్మ తొండ ఉపసర్పంచిగా గొలుసుల వెంకన్న వెలిశాల ఉపసర్పంచిగా ఆలకుంట్ల వెంకటమ్మ ఏకగ్రీవంగా ఆయా రిటర్నింగ్ అధికారులచే ఎన్నుకున్నారు. రిటర్నింగ్ అధికారులు వెంటనే వారికి నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి యువత సహకరించాలి

**మద్దిరాల/ డిసెంబర్ 12: ప్రభాత వార్త**



:గ్రామ అభివృద్ధికి గ్రామంలోని యువత సంపూర్ణ సహకారం అందించాలని గోరంట్ల గ్రామ నూతన సర్పంచ్ అంగిరేకుల రామ్మూర్తి అన్నారు.శుక్రవారం స్థానిక యువత తో కలిసి గ్రామ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై నమ్మకం తో గ్రామ సర్పంచ్ గా గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారం తో అధిక నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ యువత నూతనగా ఎన్నికైన సర్పంచ్ ను శాలువ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

**జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 12 (ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామపంచాయతీలలో మొత్తం 152 వార్డులకు గురువారం జరిగిన మొదటి విడత ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎక్కడా పెద్దగా హంగామా, ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 8 గ్రామపంచాయతీలను కైవసం చేసుకుని రెండూ పార్టీల మధ్య ఆసక్తికర పోటీ నెలకొంది.జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో బింగి కృష్ణమూర్తి (కాంగ్రెస్) గెలుపొందగా, అర్వపల్లిలో చిల్లంచర్ల విద్యాసాగర (కాంగ్రెస్) ఆధిక్యాన్ని సాధించారు. రామన్నగూడెంలో కర్నాటి వెంకన్న (బీఆర్ఎస్) విజయాన్ని నమోదు చేశారు. కాసర్లపహాడ్‌లో మంచాల లలిత (కాంగ్రెస్) గెలుపొందగా, పర్సయాపల్లిలో బానోత్ సైదులు నాయక్ (బీఆర్ఎస్) విజయం సాధించారు. బొల్లంపల్లిలో అంకిరెడ్డి వీరాంజనేయులు (బీఆర్ఎస్), తిమ్మాపురంలో బొడ్డు ఇందిరా సోమరాజు (బీఆర్ఎస్) దూసుకుపోయారు.కోడూరులో వల్లపు అవిలమ్మ (కాంగ్రెస్), కొమ్మలలో కుంటిగొర్ల శ్రీనివాస్ (కాంగ్రెస్) విజయం సాధించగా, కోమటిపల్లిలో నున్న యాదగిరి (బీఆర్ఎస్) ఆధిక్యంలో నిలిచారు. కుంచమర్తిలో మేడి వీరాస్వామి (బీఆర్ఎస్), అడివేల (అడివేముల) గ్రామంలో కలకోట శైలేందర్ (బీఆర్ఎస్) గెలుపొందారు.లోయపల్లిలో వల్లపు గంగయ్య (బీఆర్ఎస్), వేల్పుచర్లలో చెరుకు వెంకటమ్మ (కాంగ్రెస్) విజయం సాధించారు. ఉయ్యాలవాడలో పాశం కరుణాకర్ రెడ్డి (కాంగ్రెస్) ఆధిక్యంలో నిలిచారు. నాన్య తండాలో కేలోతు కాంతమ్మ (బీఆర్ఎస్), సూర్యనాయక్ తండాలో నునావత్ కృష్ణ (కాంగ్రెస్) గెలుపొందారు.మొత్తం మీద తొలి విడతలో జాజిరెడ్డిగూడెం మండలంలో రెండు ప్రధాన పార్టీల మధ్య సమాన పోటీ కనిపించింది. ప్రజాస్వామ్య పండుగలా మారిన ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోలింగ్ నమోదవడం ప్రత్యేకతగా నిలిచింది.

## అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్‌కు పద్మశాలి సంఘం అభినందనలు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 12(ప్రభాత వార్త)**



గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అర్వపల్లి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన చిల్లంచర్ల విద్యాసాగర్ పద్మశాలి సంఘం తరఫున ప్రత్యేకంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి తన కృషి కొనసాగించాలని ఆకాంక్షి స్తూ సంఘ ప్రతినిధులు విద్యాసాగర్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనం రమేష్, పొన్న శ్రీను, పొన్న సత్యనారాయణ, ఏల నర్సయ్య, పొన్న నరేష్, పొన్న రాము, పొన్న ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు,ఎన్నికలను,భాద్యతగావిధులు,నిర్వహించాలి

**.సూర్యాపేట, డిసెంబర్12, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ 2 వ విడత,ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది కి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సాధారణ పరిశీలకులు రవి నాయక్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ లో ఎన్నికల సంఘం,నిబంధనల మేరకుశుక్రవారం,ర్యాండమైజేషన్ జరిపించారు. రెండవ విడత ఎన్నికలు జరిగే పెనపహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాల్లో లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందికి పోలింగ్ విధులను కేటాయించారు. జిల్లాలో రెండవ విడత లో మొత్తం 181 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లకు, 1628 వార్డ్ సభ్యులకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 23 సర్పంచ్ లు, 166 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడంతో మిగిలిన 158 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1462 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1901 ఓ.పీ.ఓలు 2429 పోలింగ్ కోసం ర్యాండమైజేషన్ జరిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జడ్పీ సి ఈ ఓ వి వి అప్పారావు,డీపీఓ యాదగిరి, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడతలో ఎన్నికలకు పటిష్ట భద్రత

## ప్రచారంముగిశాక,స్థానికేతరులు, ఓటరు కానివారు గ్రామాల్లో ఉండొద్దు.

.కె.నరసింహ , ఎస్పి

**సూర్యాపేట, డిసెంబర్12, ప్రభాతవార్త:**



శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు రెండో విడత ఎన్నికల ప్రచారం ముగుస్తుంది, ఓటర్లు కాని వారు స్థానికేతరులు ఎన్నికలు జరుగుతున్న గ్రామాలలో ఉండవద్దు అని జిల్లా ఎస్పీ నర్సింహా తెలిపారు. జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికలు జరుగుతున్న పెనపహాడ్, చివ్వేంల, మునగాల మోతే నడిగూడెం అనంతగిరి చిలుకూరు కోదాడ మండలాల్లో జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడమైనది అన్నారు. ఐదు అంచెల భద్రత నడుమ పటిష్టంగా ఎన్నికల బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు. రెండవ దశలో 1500 మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తారు. ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలి ప్రలోభాలకు గురికావద్దు. ప్రచారం ముగిసిన తర్వాత ఎవరైనా ప్రచారం చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. సోషల్ మీడియా నందు అసత్యాలు ప్రచారం చేయవద్దు, సోషల్ మీడియాపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది అని తెలిపారు. ఎన్నికల ఫలితాల తర్వాత విజయోత్సవ సభలకు ర్యాలీలకు అనుమతి లేదని సూచించారు. పోలీసు చర్యలు, సూచనలు.1. రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో 16బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున గుంపులుగా చేరవొద్దు. 2. పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి , అనగా 12122025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. 3. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదు. 4. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి. ప్రతి బూత్‌కు ఒక టేబుల్ మరియు రెండు కుర్చీలు మాత్రమే,అనుమతించబడతాయి. వాతావరణ పరిస్థితుల నుండి రక్షి ంచుకోవడానికి గొడుగు లేదా టర్పాలిన్ ముక్కను ఉపయోగించవచ్చు. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదు. 5. బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లి ఖితపూర్వకంగా తెలియజేయాలి మరియు స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలి. 6. . బూత్ లో ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే ముద్రించాలి. 7. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదు. 8. ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి డిసెంబర్ 15 తేదీ ఉదయం 10:00 గంటల వరకు పూర్తిగా మూసి ఉంచవలెను. 9. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా , వారిపై కేసులు నమోదు చేయబడుతుంది. 10. ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డ్ మాత్రమే,అనుమతించబడుతుంది. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకెళ్లడానికి అనుమతి లేదు. 11. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదు. 12. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా తమ నివాసాలకు తిరిగి వెళ్లాలి. 13. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదాప్రదర్శనలు,నిర్వహించడానికి అనుమతి లేదు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేయబడుతుంది.ఎన్నికలు స్వచ్ఛంగా,ప్రశాంతంగాజరగేందుకుప్రజలు,పోలీసులకు పూర్తిసహకారం,అందించాలనికోరడమైనది,అనితెలిపారు.

## మండలంలో సర్పంచ్ లుగా గెలిచిన వారు వీరే

బోనకల్, ప్రభాతవార్త




:సీతానగరం సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్ము గిరి బిక్షమయ్య 44 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. గోవిందాపురం(ఏ)లో కాంగ్రెస్ అభ్యర్థి ఇస్రం కరుణ 75 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. గార్లపాడులో ఏంటదిసిపిఎం అభ్యర్థి తాతా లక్ష్మీ నారాయణ 98 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. రామాపురంలో కాంగ్రెస్ అభ్యర్థి మంద మంగమ్మ 29 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. లక్ష్మీపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి శిలువ 37 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. రాపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి తాళ్లూరి వెంకటరాములు 73 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి కొంగల శ్రీనివాసరావు 129 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. రామన్నపేట లో కాంగ్రెస్ అభ్యర్థి కర్నాటి రామకోటేశ్వరరావు 204 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. తూటికుంట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తుళ్లూరి లక్ష్మీ నరసయ్య 650 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. జానకిపురంలో ఇండిపెండెంట్





అభ్యర్థి కర్రకొండ సులోచన 45 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. చిన్న బీరవల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిని సంద్ర సరిత 23 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. చిరునోములలో కాంగ్రెస్ అభ్యర్థి అనుమోలు చంద్రకళ 321 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. చొప్పకట్లపాలెంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాటేపల్లి అశ్విని 143 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. గోవిందాపురం ఎల్ లో సిపిఎం అభ్యర్థి మంద కరుణ 228 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. ఆళ్లపాడులో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లబోయిన నాగేశ్వరరావు 48 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. మోటమర్రిలో కాంగ్రెస్ అభ్యర్థి మర్రి

సురేష్ 93 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. బ్రాహ్మణపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఈది కనకతార 389 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. పెద్ద బీరవల్లిలో సిపిఎం అభ్యర్థి చింతలచెరువు కోటేశ్వరరావు 367 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. బోనకల్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ జ్యోతి రావినూతల భూక్య బద్రు నాయక్ నాయక్కాంగ్రెస్ . ముష్టికుంట్ల పిల్లలమర్రి నాగేశ్వరరావు కాంగ్రెస్. ఓట్లతో భారీ మెజారిటీతో విజయం సాధించారు

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

బోనకల్, ప్రభాతవార్త

మండలంలో గ్రామపంచాయతీ ఎలక్షన్స్ ప్రశాంతంగా జరగడానికి పోలీసులకు సహకరించిన మండల ప్రజలకు అదేవిధంగా రాజకీయ పక్షాలకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున కృతజ్ఞతలు డిసెంబర్ 17 వరకు కూడా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కావున గెలిచిన అభ్యర్థులకు విజయోత్సవ ర్యాలీలు గాని ఏలాంటివి అనుమతించరు ర్యాలీలకు పోలీస్ పర్మిషన్ ఉండదు మేము పోలీసు వాళ్లకు చెప్పామని ఎవరైనా డీజే యజమాను చెప్తే డీజే పెట్టవద్దు అలా డీజే పెడితే సీజ్ చేయబడుతుంది.వినాయక నిమజ్జనం అప్పుడు కూడా డీజే యజమానులను బైండోవర్ చేయడం జరిగింది అవి ఆరు నెలలు వరకు అమలులో ఉంటుంది కాబట్టి బాండోవర్ను కూడా ఎగ్జిక్యూట్ చేయడం జరుగుతుంది కావున గమనించగలరు .ఎలక్షన్లు గెలిచిన అభ్యర్థులు కూడా చట్టానికి సహకరించగలరు. ఎవరైనా అభ్యర్థులు ర్యాలీలు గాని ఊరేగింపులుగాని చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తాము ఎలక్షన్ కమిషన్ కూడా వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు




## బిజెపి అభ్యర్థిని గెలిపించండి నిడమనూరు

నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్12

మండల కేంద్రంలోని బిజెపి బలపరిచిన కన్నబోయిన సరస్వతి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగ వర్షిత్ అన్నారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన తెలిపారు. విద్యావేత్త అయిన మహిళను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోటేశ్వరి, శృతి తదితరులు పాల్గొన్నారు.

## తూటికుంట్ల వార్డులు 10(10)తో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి

తుళ్లూరి.లక్ష్మీ నరసయ్య



మండలంలోని మొదటి విడతగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలోబోనకల్, ప్రభాతవార్త :మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తుళ్లూరి లక్ష్మీ నరసయ్య 650 మెజార్టీతో ఘనవిజయాన్ని సాధించారు ఈ విజయంతో పాటు ఈ గ్రామంలో పది వార్డులకు గాను పది వార్డులు వారే కైవసం చేసుకోవడం జరిగింది. పదివార్డుల అభ్యర్థుల వివరాలు కే. ఝాన్సీ ఫస్ట్ వార్డ్, కే.సుందరమ్మ రెండో వార్డ్, టి శ్రీనివాసరావు మూడో వార్డ్, పి. ప్రవీణ్ నాలుగో వార్డ్, కె.చిన్నప్ప ఐదో వార్డ్, డి.సురేందర్ ఆరో వార్డ్ పి.ఆదినారాయణ ఏడో వార్డ్,ఎం. లక్ష్మి ఎనిమిదో వార్డ్, కె.అచ్చయ్య తొమిదోవ వార్డ్,యు.లక్ష్మి పదోవ వార్డ్ సభ్యులు గెలుపొందారు. అనంతరం సర్పంచ్ తుళ్లూరి.లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ బోనకల్ మండల చరిత్రలోనే ఏ గ్రామంలో కూడా పదికి పది వార్డులు గెలిచి సర్పంచ్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీ తెచ్చుకున్న అభ్యర్థులు లేరని ఈ గెలుపుకు సహకరించిన ప్రత్యేక ఓటర్ మహాశయులకు వారు కృతజ్ఞతలు చెప్పారు గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న తానే దగ్గర ఉండి చూసుకుంటానని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వారు తెలియజేశారు వారికి గెలుపుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేపటి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**వల్లభి ఏకగ్రీవం - మిగిలిన 24 పంచాయతీల్లో పోలింగ్ హోరాహోరీఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ - 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభం**

ముదిగొండ ప్రభాతవార్త

ముదిగొండ మండలంలో రేపు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మండల పరిధిలో మొత్తం 25 పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, వల్లభి మేజర్ పంచాయితీ ఏకగ్రీవం కావడంతో మిగిలిన 24 పంచాయతీలలోనే ఎన్నికలు జరగనున్నాయి.పోలింగ్ ప్రక్రియ రేపు ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అవసరమైన సామగ్రి పంపిణీ, భద్రతా బందోబస్తు వంటి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలింగ్ జరిగేందుకు ప్రతి కేంద్రంపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.ప్రచారం ముగియడంతో అభ్యర్థులు, పార్టీ నాయకులు ఇప్పుడు ఓటర్ల తీర్పు కోసం ఎదురు చూస్తుండగా.. రేపటి పోలింగ్, లెక్కింపు పై మండలవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్కు పద్మశాలి సంఘం అభినందనలు

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 12(ప్రభాత వార్త)

గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అర్వపల్లి గ్రామ సర్పంచ్గా విజయం సాధించిన చిల్లంచర్ల విద్యాసాగర్ పద్మశాలి సంఘం తరఫున ప్రత్యేకంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి తన కృషి కొనసాగించాలని ఆకాంక్షి స్తూ సంఘం ప్రతినిధులు విద్యాసాగర్కు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనం రమేష్, పొన్న శ్రీను, పొన్న సత్యనారాయణ, ఏల నర్సయ్య, పొన్న నరేష్, పొన్న రాము, పొన్న ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కోడ్ ను అతిక్రమిస్తే కఠిన చర్యలు

**సీఐ మురళి100 మీటర్ల పరిధిలోనీ షాపుల్లో కుటుంబ సభ్యులు తప్ప ఇతరులకు అనుమతి లేదుసీఐ మురళి ఆదేశాల మేరకు షాపు యజమానులకు నోటీసుల పంపిణీ.**

ముదిగొండ ప్రభాతవార్త



ముదిగొండ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల పోలింగ్ కేంద్రాల పరిధిలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల నుంచి 100 మీటర్ల లోపల ఉన్న ఇండ్లు, షాపుల్లో కుటుంబ సభ్యులు తప్ప ఇతరులు ఎవరూ ఉండకూడదని సీఐ మురళి ఆదేశాలు ఇచ్చారు.ఈ మేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో పోలీసు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇళ్ల యజమానులకు, షాపుల యజమానులకు నోటీసులు అందజేశారు. నియమావళిని ఉల్లంఘించిన పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు, కేసులు నమోదు చేయాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు.ఎన్నికల సమయంలో అనవసర రద్దీ, పార్టీ కార్యకర్తల చేరికలు, గుంపులు చేరడం వంటి ఘటనలను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. శాంతియుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఐ మురళి తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఆర్ వో ల పాత్ర కీలకం

**పారదర్శక ఎన్నికల నిర్వహణపై సీఐ మురళి కీలక సూచనలుఓట్ల లెక్కింపు నుంచి ఉపసర్పంచ్ ఎన్నిక వరకు తప్పులు లేకుండా చూడాలి**

ముదిగొండ ప్రభాతవార్త



.ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సీఐ మురళి ముఖ్య సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలను) పాత్ర అత్యంత కీలకం అని ఆయన పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు, అనంతరం జరిగే ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియలు పూర్తి పారదర్శకతతో, నిబంధనలు పాటిస్తూ, ఎలాంటి వివాదాలకూ తావులేకుండా నిర్వహించాల్సిన బాధ్యత ఆర్వోలపై ఉంటుందని సీఐ మురళి తెలిపారు.తమకు కేటాయించిన పంచాయతీల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని, పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాల వద్ద నుంచి పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది, సామగ్రి తరలింపు సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రశాంతత, భద్రత, నిష్పక్షపాతం !! ఇవే ఎన్నికల ప్రధాన ప్రమాణాలని, వాటిని ఖచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆర్వోలకు సీఐ మురళి సూచనలు చేశారు.మండలంలో శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## కొడుకు చేతిలో తండ్రి హతం

గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రోకలి బండతో కొడుకు దాడి చేయగా తండ్రి మృతి చెందిన సంఘటన మండలంలోని దామరవంచ శివారు హట్యా తండాలో జరిగింది. గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హట్యా తండా కు చెందిన దారావత్ నందిరాం (45) కుటుంబం ఉపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నారు. ఈనెల 11న పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తండాకు చేరుకున్నారు. కాగా అదే రోజు రాత్రి మద్యం మత్తులో ఉన్న నందిరాం అతని భార్య, కుమారుడితో గొడవపడ్డాడు. వారిపై రోకలిబండతో దాడికి ఉపక్రమించగా అడ్డుకున్న కొడుకు కృష్ణ అదే రోకలిబండతో తండ్రిపై దాడి చేశాడని ఎస్ఐ తెలిపారు. ఈ దాడితో స్పృహ కోల్పోయిన నందిరాంను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి సోమ్లి ఫిర్యాదు మేరకు కొడుకు కృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

## నల్ల బెల్లం,పట్టిక పట్టివేత :

నెల్లికుదురు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

పోలీసు వాహన తనిఖీల్లో వ్యక్తుల నుండి సారాయి తయారు చేయడానికి ఉపయోగించే 10 క్వింటాళ్ల బెల్లం, 50 కిలోల పిల్లల పటికను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సీతా రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.....బుధవారం సాయంత్రం అందాజా 6 గంటల సమయంలో ఒక నమ్మదగిన సమాచారం మేరకు బీదర్ నుండి మహబూబాబాద్ నకు బొలెరో పికప్ వాహనంలో నల్లబెల్లము పట్టిక మరియు నాటు సారా వస్తున్నది అని ఒక నమ్మదగిన సమాచారం మేరకు అట్టి వాహనమును పట్టుకొని చెక్ చేయగా అందులో 20 బస్తాల నల్ల బెల్లం ( 10 క్వింటాల నల్ల బెల్లం) ఒక బస్తా పట్టిక(50 ణ పట్టిక ),10 లీటర్ల నాటు సారా కలదు బొలెరో పికప్ వాహనం డ్రైవర్ను పట్టుకొని వివరాలు తెలుసుకోనగా ఎట్టబోయిన మహేష్ తండ్రి ఇస్తారీ వయసు 25 సంవత్సరాలు ముదిరాజ్ వెలువర్తి గ్రామము యాదాద్రి భువనగిరి డిస్టిక్ అని టిక్యా తండా తొర్రూర్ నకు చెందిన 2.జాటోత్ నవీన్, 3.సురేష్ లు తీసుకొని రమ్మనగా నల్లబెల్లము పట్టిక సారా తీసుకొని వస్తుండగా నెల్లికుదురు పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినారు

## మంత్రి అనుచరుడిపై కేసు నమోదు

వరంగల్ క్రైం డిసెంబర్12 ప్రభాతవార్త

కొండా దంపతుల ప్రధానఅనుచరుడు నవీన్ రాజ్ అతని అనుచరులపై ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. గత నాలుగు రోజుల క్రితం 25వ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాజిద్ పై దాడి చేసిన ఘటన పై బాధితుడు సాజిద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఇంతేజ్ గంజ్ పోలీసులు. నవీన్ రాజ్ తీరుపై వాట్సాప్ గ్రూపుల్లో ఆడియోలు పెట్టినందుకు తనను కత్తితో బెదిరించి దాడి చేశారని ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నారు. విచారణ చేపట్టిన పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్లు 118, 296, 351 కింద నవీన్ రాజ్ అనుచరులపై కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలనీ ప్రాణ రక్షణ కాలించాలని బాధితుడు పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేసాడు.

## యాదగిరిగుట్ట మండలంలో ఉప సర్పంచులు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

:యాదగిరిగుట్ట మండలంలో ఉప సర్పంచులను శుక్రవారం ఎంపిడిఓ నవీన్ కుమార్ ప్రకటించారు. 23 గ్రామ పంచాయతీలలో ఉప సర్పంచ్ల వివరాలు ఇలా ఉన్నాయి. బహుపేట పొలం లలిత,చిన్న గౌరయిపల్లి సుర శ్రీనివాస్, చిన్న కందుకూర్ కాటం శ్రీకాంత్, చోల్లేరు గవల భాస్కర్, దాతరపల్లి ధీరవత్ నర్సింహ, ధర్మారెడ్డి గూడెం అలకుంట్ల చంద్రకళ, గౌరయిపల్లి బింగి లక్ష్మీపతి, జంగంపల్లి గుండ్ల బాల కృష్ణ రెడ్డి, కచారం బర్మా మోనిక, కంటంగూడెం ఏనుగుల ఉమా, లప్ప నాయక్ తండ ధీరావత్ లక్ష్మి, మహబూబపేట సోకం అనిత, మైలారగూడెం బండి అశోక్ కుమార్, మల్లాపురం జిన్నా బాలరాజు, మర్రిగూడెం దుంపాల ఎల్లేష్, మాసాయిపేట పాశం సంగీత, పెద్దకందుకూరు సీసా రమేష్, రాళ్లజనగాం భూషమైన కుమార రాజా, రామజీపేట యాట పరుశురాములు, సాధువెల్లి డొంకన శ్రీకాంత్, సైదాపురం డుంబాల వెంకట్ రెడ్డి, తాళ్లగూడెం పిట్టల గోవర్ధన్, వంగపల్లి చిన్నం మల్లయ్య ఎన్నికయ్యారు.

## సి పి ఐ , బలపర్చిన అభ్యర్థులనే గెలిపించండి ఎం ఎల్ సి సత్యం

మోటకొండూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో సి పి ఐ, బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను బడుగు బలహీన వర్గాల అభ్యర్థులనే అధిక మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ జిల్లా సి పి ఐ కార్యదర్శి, ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు.ఆయన శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే వారిని సర్పంచిగా ఎన్నుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇ ఇమ్రాన్, రేగు సిద్దయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్ ,ఇందిర కాంగ్రెస్ మండల నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ గాధగాని మాణిక్యం, టిఆర్ఎస్ మోటకొండూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య ,సిపిఐ



బిఆర్ఎస్ నాయకులు ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, గణేశ్, జీవికలపల్లి పాండు, గొట్టిపాముల సునీల్ ,బొట్ల నర్సింలు ,అనంతుల జంగారెడ్డి, కొల్లూరు స్వామి, వంగపల్లి మహేందర్, రేగు యాదయ్య ,బోలగాని లక్ష్మీనారాయణ ,వస్పరి బీరయ్య ,బోగారం పాండు, ఎత్తరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## రాజాపేట మండలంలో ఉప సర్పంచులు వీరే

రాజాపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

రాజపేట మండలంలో ఉప సర్పంచులను శుక్రవారం ఎంపిడిఓ నాగవేణి, ఎంపిఓ ఆవుల కిషన్, సూపర్ ఇండెంట్ ఇన్నారెడ్డి లు ప్రకటించారు. 23 గ్రామ పంచాయతీలలో ఉప సర్పంచ్ల వివరాలు ఇలా ఉన్నాయి. రాజాపేట నమిల కేదారి,కాల్వపల్లి కళ్లెం పాండరి,బసంతాపురం గుల్లపల్లి రాజు, జాల కొల్లూరు లావణ్య, పాముకుంట ఎండి షరీఫ్, నర్సాపురం నారపాక కరుణాకర్, చల్లూరు బొంత సుధాకర్, పారుపల్లి బూడిగే కరుణాకర్, నెమిల మార్క శివకుమార్, దూది వెంకటాపురం ఇరగ దిండ్ల వెంకటేష్, సోమారం జంగా శ్రీకాంత్ , కొండ్రెడ్డి చెరువు ఉచ్చెంతల కళ్యాణి, బూరుగుపల్లి మక్తల శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మక్కపల్లి పుప్పాల సిద్దులు, సింగారం కొవ్వూరి కరుణాకర్ రెడ్డి, రఘునాథపురం కలకుంట్ల కళ్యాణి, న్యూ జాల ఠాకూర్ ధనరాజ్ సింగ్, రేణికుంట బోల్ల హర్షవర్ధన్ రెడ్డి, కుర్రారం రావి కొండల్ రెడ్డి, బొందుగుల అబ్దుల్ ఆబిద్,బేగంపేట బద్దం మధుసూదన్ రెడ్డి, ఎన్నికయ్యారు. మల్ల గూడెం రెడ్డబోయిన కవిత ఎన్నిక కాగా పుట్టగూడెంలో వార్డు కొరకు వేసిన నామినేషన్ల దారులు ఉపసంహరించుకోవడంతో ఎన్నిక కోసం ఎవరూ ముందుకు రాకపోవడంతో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడినది.

## కాంగ్రెస్ నుండి శ్రీధర్ సస్పెండ్..



ఆలేరు, డిసెంబర్ 12, ప్రభాతవా

కొల్లూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోటగిరి జయమ్మ శ్రీధర్ను పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరేళ్లపాటు సస్పెండ్ చేస్తున్నట్లు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన కోటగిరి శ్రీధర్ రెండవ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలను పట్టించుకోకుండా రెబల్ అభ్యర్థిగా సర్పంచ్ పోస్టుకు పోటీ చేసి, గ్రామ ఓటర్లను తప్పుదోవ పట్టించా రని, కాంగ్రెస్ అధికారిక అభ్యర్థికి నష్టం కలిగించేలా అబద్ధ ప్రచారం చేశారని తెలిపారు. దీంతో పార్టీ శ్రమ, ప్రతిష్టకు భంగం కలిగిన నేపథ్యంలో ఉన్నత నాయకత్వ ఆదేశాల ప్రకారం సస్పెన్షన్ చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.జిల్లా డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర రాజు సూచనల మేరకు ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లూరు నూతన సర్పంచ్ జనగాం సుధా రాణి, ఉపసర్పంచ్ గాజుల దశరథ, వార్డు సభ్యులు ఆంజనేయులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు పాండవుల భాస్కర్,మాజి సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, మధు, జియా, గ్యాదపాక దీప, తదితరులు పాల్గొన్నారు

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

మోటకొండూర్ డిసెంబర్ 12, ప్రభాత వార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పించాలని సికిందర్ నగర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని సికిందర్ నగర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి పసల ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్రవారం కార్యకర్తలు,నాయకుల తో కలిసి సికిందర్ నగర్ గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడు తూ గ్రామ ప్రజలందరూ తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని ఓటర్లను సర్పంచ్ అభ్యర్థి వేడుకున్నారు. అలాగే వార్డు సభ్యులను కూడా గెలిపిం చాలని అన్నారు ప్రజా సమస్యలే పరమా వధిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే తన సమ స్యలుగా భావిస్తూ పరిష్కారం దిశగా ముందుకు వెళ్తున్నానని. అన్నారు. పదవిని దక్కించుకు నేందుకు ఇతర రాజకీయ పార్టీల నేతలు ఎన్నో మాయ మాటలు చెబుతుంటారని వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని మీకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ లక్ష్యంగా పని చేస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇవ్వా లంటూ ఓటర్లను వేడుకున్నారు. తాత, నీ ఓటు నాకే వెయ్యి. అని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తానుసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

# మహిళా సాధికారతకు పునాది


**ఖమ్మం వనసమారాధనలో కీలక సందేశం.**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త డిసెంబర్ 12:

ఖమ్మం జిల్లా ।విగిగేది-లీనిశిలీతి రిసోర్స్



పర్సన్స్ ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ మరియు పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, ।విగిగేది జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పాల్గొన్నారు. ।విగిగేది నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఫజల్ సంగయ్య, రఫీ తదితరులు హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టం చేశారు.కార్యక్రమంలో మాట్లాడిన కమర్తపు మురళి ళిశిలు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, మహిళా సాధికారత వేగవంతం కావడానికి లీనిశిలీతి రిసోర్స్ పర్సన్స్ చేస్తున్న కృషి అ వ యా ల్ య వ ు ని అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా, మహిళల ఆర్థిక స్థితిని బలోపేతం చేసే దిశలో ళిశిలు భారం మోస్తున్నారని, పట్టణ పేదల అభివృద్ధికి ళిశిలు వంతెనలుగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ళిశిలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు న్యాయమైనవేనని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తానని మురళి హామీ ఇచ్చారు. మహిళలు బలపడితే సమాజం బలపడుతుందని, అందుకే వారి కోసం పనిచేస్తున్న ళిశిలు మరింత గౌరవానికి అర్హులని అన్నారు.కార్యక్రమంలో కొత్త సీతారాములు కూడా ళిశిల సమస్యలను గుర్తించి, ।విగిగేది వారి తరఫున ఎప్పుడూ నిలబడ్డట్టు తెలిపారు. ।విగిగేది



నగర అధ్యక్షుడు నరాల నరేష్ మోహన్ నాయుడు ళిశిల హక్కుల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వనసమారాధన కార్యక్రమంలో సుజాత, ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం వనములు నాటుతూ పర్యావరణ పరిరక్షణపై సందేశం అందించారు.

# గ్రామాల అభివృద్ధి కోసం మంచి నాయకులను ఎన్నుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త




గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామాల కోసం నిజాయితీగా పనిచేసే, అందరూ మెచ్చే మంచి నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం జరిగిన గ్రామపంచాయతీ మూడో విడత పోలింగ్ నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ మండలాల్లో నిర్వహించిన ఓటు అవగాహన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. నారాయణపూర్ మండల కేంద్రంతో పాటు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, అడ్డగూడూరు మండలంలో తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపీడీవో, గుండాల మండల కేంద్రంలో అదనపు డీఆర్డీఓ సురేష్ నాయకత్వంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఓటర్లతో ఓటును డబ్బుకు, మద్యానికి లేదా ఇతర ప్రలోభాలకు అమ్ముకోము, మంచి సర్పంచ్ లేదా వార్డు సభ్యుడిని ఎన్నుకుంటాం అనే ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య పునాదైన ఓటు హక్కును ప్రతి ఓటరు తప్పక వినియోగించాలన్నారు. విద్యార్థుల్లో నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీలు, చైతన్య కార్యక్రమాల ద్వారా వారు తమ ఇంట్లో పెద్దలకు ఓటు విలువను వివరించడం వల్ల సమాజంలో మంచి మార్పు వస్తుందని అన్నారు. విద్యార్థులు ఓటర్లు కాకపోయినా రాబోయే కాలో వారు ఓటర్లుగా మారతారన్నా రు. వాళ్లలో ఏర్పడుతున్న అవగాహన భవిష్యత్తుకు బలమని అన్నారు. అభ్యర్థులు ఇచ్చే డబ్బు, మద్యం, బహుమతులు, బిర్యానీ వంటి ప్రలోభాలకు లోబడితే, ఎన్నికల్లో గెలిచిన తర్వాత గ్రామ అభివృద్ధి గురించి అడిగే నైతిక హక్కును ప్రజలు కోల్పోతారని కలెక్టర్ హెచ్చరించారు. మన ఇంట్లో, మన పని ప్రదేశాల్లో, మన గ్రామంలో అభివృద్ధి చేసే నాయకుడెవరు, అవసర సమయంలో అందుబాటులో ఉండేవారు ఎవరు అనే విషయంలో చర్చించి, నిజంగా గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తారనే నమ్మకంతో ఓటు వేయాలని సూచించారు. గ్రామాలు సుస్థిరంగా అభివృద్ధి చెందినప్పుడే పట్టణాలు, నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఇటీవల బొమ్మలరామారం, వలిగొండ మండలాల్లో నిర్వహించిన ఓటు అవగాహన ర్యాలీల వల్ల ఓటర్లలో మంచి చైతన్యం ఏర్పడిందని, కొంతమంది మహిళలు మా ఓటు హక్కును అమ్ముకోమని తమ ఇళ్ల ముందు బోర్డులు కూడా పెట్టిన విషయాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

... అభివృద్ధికి బాటలు వేయండి

... ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం లోని రాయిని పాలెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిలకల మురళీయాదవ్ గెలుపు కోరుతూ ర్యాలీ చేపట్టగా గ్రామస్తులు ఎమ్మెల్యే కి హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ్ముడు మురళీ యాదవ్ కత్తెర గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. ప్రచారం లో భాగంగా కాల్వపల్లి, సుబ్బారెడ్డి గూడెం, ఆలగడప,



ముల్కలకాల్వ, అవంతి పురం, గూడూరు గ్రామాలలో నిర్వహించిన ర్యాలీల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బస్వయ్య గౌడ్, నాయకులు రాగిరెడ్డి జగ్గారెడ్డి, పొలగాని వెంకటేష్ గౌడ్, చిలకల శ్రీను యాదవ్, చిలకల వెంకన్న యాదవ్, చల్లా రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే వారినే గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి.

త్రిపురారం, డిసెంబర్ 12. ప్రభాతవార్త:.



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాపక్షం వహించే సిపిఎం పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోప్రజా సంఘాలు బలపర్చిన సిపిఎం పార్టీ అభ్యర్థి ద్వైద జానకమ్మకు మద్దతుగా రోడ్ షో నిర్వహించి ఇంటింటి ప్రచారంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండ ఎర్రజెండా అని ఎర్రజెండా పక్షాన ప్రజల కోసం పోరాడే ద్వైద జానకమ్మను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమె పని చేస్తారన్నారు. ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించి ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండాసామాజిక న్యాయం కొరకు పోరాడే నిస్వార్థ ప్రజా సేవకులైన పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీ ్మనారాయణ, పార్టీ మండల కార్యదర్శి ద్వైద శ్రీను, మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, ఎస్ కె జానీ, మధు, రామచంద్రు తదితరులున్నారు.

# ప్రలోభాలను తిరస్కరిస్తేనే స్వచ్ఛమైన పాలన అందుతుంది

## : కలెక్టర్ హనుమంతరావు

సంస్థాన్నారాయణపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛా వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగిస్తే తప్పా వారి తలరాతలు మారవని జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు అన్నారు. శుక్రవారం సంస్థాన్నారాయణపురంలో ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకే స్వీప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. మిగతా రెండు విడతల్లో కూడా అత్యధిక పోలింగ్ నమోదు అయ్యేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. యువత తీరు మారాలని, ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. మద్యం, డబ్బుకు ఓటు వేయవద్దని, ఓటర్లను చైతన్యపరిచేలా విద్యార్థులు కూడా ప్రవర్తించాలన్నారు. ఓటర్లు డబ్బు, మద్యంను తిరస్కరిస్తే అభ్యర్థులు తిరిగి పంపరని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేస్తే ఎన్నికైన ప్రజా ప్రతినిధిని ప్రశ్నించి పని చేయించుకోవచ్చన్నారు. అమలుకు నోచుకోని హామీలకు లొంగవద్దన్నారు. గ్రామాల అబివృద్ధి ఎవ్వరితో సాధ్యమో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఐఎఎస్, ఐపిఎస్‌లకు పాఠాలు నేర్పే కేంద్రంగా వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామం నిలిచిందని, దాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలంతా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, తహశీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ జగన్, ఎంపిఓ నర్సింహారావు, ఎపిఎం శ్రీదేవి, సిసిలు, విష్ణు, సత్యనారాయణ, గడ్డం వెంటకయ్య, మహిళా సమాఖ్య సభ్యురాలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,

సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364